


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

email : lakshyam2013@gmail.com

ఎడిటర్ ఇన్ చీఫ్ - మధుసూదనరావు చల్లా

R.N.I. No. APTEL/2013/48712




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి : 12 సంచిక : 168 శనివారం 26-07-2025 పేజీలు : 8 వెల :3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## ముఖ్యమంత్రి.. ఆయన కుటుంబ సభ్యులే

# పీ-4 మార్గదర్శకులు

**అమరావతి, జూలై 25 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సంకల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను కూడా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై జరిగిన సమీక్షలో అధికారులకు స్పష్టం చేశారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా భాగస్వాములు అవుతారని చెప్పారు. అందరిలో చైతన్యం నింపేలా... మరింత మంది సంపన్నులు మార్గదర్శులుగా ముందుకు వచ్చేలా తన నిర్ణయం దోహద పడుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని, పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దీనిని విజయవంతం చేసేందుకు అత్యుత్తమ విధానాలను అన్ని చోట్లా అమలు చేసి చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా... వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలని నిర్దేశించారు.




- బంగారు కుటుంబాలకు సాయం అందించాలని నిర్ణయం
- రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసిరావాలి
- ఇప్పటివరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత
- 'జీరో పావర్టీ పీ4' సమీక్షలో వెల్లడించిన సీఎం చంద్రబాబు

ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలని చెప్పారు. అలాగే కార్పొరేట్ సంస్థలు దీనికి కలిసి వచ్చేలా చూడటంతో పాటు వారితో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్నారైలు, పారిశ్రామిక వేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలని నిర్దేశించారు. పీ4 కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు రాష్ట్రస్థాయిలో దాతలు ముందుకు వస్తే వారిచ్చే నిధుల కోసం కామన్ ఫండ్ ఏర్పాటు చేయాలని, దాని ద్వారా బంగారు కుటుంబాలకు సాయం అందించవచ్చని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఆగస్ట్ 10లోగా పీ4 ప్రాధాన్యతల సర్వే**

'బంగారు కుటుంబాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను ఆగస్ట్ 10లోగా



మిగితా 2లో



## పెన్షన్‌దారులకు కూటమి ప్రభుత్వం శుభవార్త

- ఆగష్టు నుంచి కొత్తగా 1.95 లక్షల మందికి పెన్షన్

**అమరావతి, జూలై 25 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఆగష్టు నుంచి దాదాపు లక్షమందికి పైగా కొత్త పెన్షన్లు ఇవ్వనున్నారు. ఇప్పటి వరకు పెన్షన్ అందని వారు లబ్ధిదారులుగా పేరును నమోదు చేసుకోవచ్చు. కూటమి ప్రభుత్వం పెన్షన్ దారులకు ఆగష్టు నుంచి అదనంగా మరో 1,09,115 మందికి పెన్షన్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దీనికి సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు మొదలుపెట్టారు. అర్హులైన వారు ఎవ్వరూ పెన్షన్ తీసుకోకుండా ఉండకూడదనే ఆలోచనతో ఇప్పుడు మళ్లీ పెన్షన్ పథకాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ కొత్త పెన్షన్ వివరాలు... ఎవరైనా పెన్షన్ పొందుతున్న భర్తలు చనిపోతే, వారి భార్యలు ఈ పెన్షన్లకు అర్హులు. గతంలో కూడా ఇలాంటి వితంతు పెన్షన్లు ఇచ్చారు. కాదంటే ఇంకా చాలామంది కొత్తవారు ఉండిపోయారు. వారికోసమే ప్రభుత్వం ఇపుడు ఈ నిర్ణయం తీసుకుంది. భర్త చనిపోతే కచ్చితంగా భార్యకు పెన్షన్ ఇవ్వాలనే ఆలోచనతో ఈ కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రతినెలా ఇలా కొత్తగా చనిపోతున్నవారి లిస్ట్‌ని సెలెక్ట్ చేసి, వారి భార్యలను ఈ కొత్త పెన్షన్ల లిస్ట్‌లో

మిగితా 2లో

- మాట ఇచ్చిన విధంగా మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తాం
- వచ్చే మార్చి నాటికి ప్రభుత్వ భవనాలు.. వసతుల కల్పన పూర్తి
- గత ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్‌కు - ఏపీకి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి
- సింగపూర్ పర్యటనతో ప్రభుత్వంపై ఉన్న ముద్ర తొలగిస్తాం...!
- అమరావతి పర్యటన అనంతరం మీడియాతో మంత్రి నారాయణ

# రాజధానిపై దుష్ప్రచారాలు నమ్మొద్దు...!



**అమరావతి, జూలై 25 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** అమరావతి రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు ఏఒక్కరూ నమ్మవద్దని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి. నారాయణ అన్నారు. ప్రజలకు, అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు. అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి మంత్రి నారాయణ శుక్రవారం పరిశీలించారు. నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు, గెజిటెడ్ అధికారులు టైప్ - 1,టైప్ -2, గ్రూప్-డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు. అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి మంత్రి తెలుసుకున్నారు. అనంతరం నేలపాడులో మీడియాతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం అమరావతిపై

మిగితా 2లో

# అమరావతిలో ప్రెస్‌క్లబ్‌కు భూమిని కేటాయించండి

## మంత్రి నారాయణకు సచివాలయ జర్నలిస్టుల విజ్ఞప్తి



**అమరావతి, జూలై 25 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** అమరావతిలో జర్నలిస్టులు అంతా కలిసి ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసుకోవడానికి వీలుగా తగిన భూమిని కేటాయించాలని సచివాలయ జర్నలిస్టులు సచివాలయంలో పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణను కోరారు. శుక్రవారం మంత్రిని కలిసిన జర్నలిస్టుల ప్రతినిధుల బృందం ప్రజా రాజధాని అమరావతిలో ప్రెస్ క్లబ్ కోసం భూకేటాయింపులు చేయాలని విజ్ఞప్తి

మిగితా 2లో



2లో

## ఎంపీ మిథున్ రెడ్డికి

# షాక్..!

- ఏపీ లిక్కర్ స్కాంలో మరోసారి నిరాశ
- బెయిల్ పిటిషన్‌పై విచారణను 29కి వాయిదా ఇక జైల్లోనే..!

# ఆయుష్ విభాగంలో 358 పోస్టుల భర్తీకి నిర్ణయం

- సేవల విస్తరణకు సత్వర నియామకాలు చేపట్టాలని మంత్రి ఆదేశం
- 71 మంది డాక్టర్లు, 26 జిల్లాలకు ప్రోగ్రాం మేనేజర్లు, సహాయకుల సత్వర అవసరం




2లో



2లో

## తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పెంపు ఆశలపై..

# నీళ్లు చల్లిన సుప్రీం కోర్టు..!

- ఏపీ, తెలంగాణ అసెంబ్లీ నియోజకవర్గాల పెంపుపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

# అమరావతిలో వ్యాలీలు కాదు..!

- చేపల చెరువులు తవ్విస్తాం
- వైసీపీ మాజీ ఎమ్మెల్యే
- రాజకీయ దుమారానికి తెరలేపిన కేతిరెడ్డి



2లో

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శనివారం 26 జూలై 2025

# ముఖ్యమంత్రి.. ఆయన కుటుంబ సభ్యులే పీ-4 మార్గదర్శకులు

పూర్తి చేయాలని, మార్గదర్శులు అందించే ఆర్థిక, ఆర్థికేతర సాయంపై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రతీ మార్గదర్శికి అధికారులు నమ్మకాన్ని కలిగించాలి. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాలు, మార్గదర్శుల వివరాలు సరిగ్గా నమోదు చేసినప్పుడే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. పీ4 నిర్వాహకులు, బంగారు కుటుంబాలకు ఆన్‌లైన్ ద్వారా అవగాహన కల్పించాలి.' అని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు.

**మార్గదర్శులుగా 57,503 మంది నమోదు**

ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను 'మార్గదర్శులు' దత్తత తీసుకునేలా చూడాలని మరోసారి అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని...మొత్తం లక్ష్యం నెరవేరాలంటే మరో 2 లక్షల మంది మార్గదర్శుల అవసరం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని..విశాఖపట్నం జిల్లా ఈ విషయంలో చివరిన ఉందని వెల్లడించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ మెసేజ్ రూపంలో సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా, ఇతర ప్లాట్ ఫామ్‌ల ద్వారా పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తలపెట్టిన డిజిటల్ ప్రమోషన్ కార్యకలాపాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**3 విధానాల్లో జీరో పావర్టీ పీ4 అమలు**

3 విధానాల్లో జీరో పావర్టీ పీ4ను అమలు జరుగుతోంది. బంగారు కుటుంబాన్ని మార్గదర్శి దత్తత తీసుకోవడం, వారికి ఆర్థికేతర సాయాన్ని అందించటం మొదటి విధానం. దీనికి కాలపరిమితి అంటూ ఏమీ ఉండదు. రెండో విధానంలో 'ఫండ్ ఏ నీడ్', దీని కింద ఎవరికైతే ఆర్థిక అవసరాలు ఉంటాయో వారికి నగదు సాయం అందించేలా కార్యాచరణ రూపొందించారు. అయితే దీనికి కాలపరిమితి ఉంటుంది. మూడో విధానంలో గ్రామాలను, మండలాలను దత్తత తీసుకోవడం... ఒక ప్రాంతంలో, ఒక ఊరిలో కమ్యూనిటీ అవసరాలు తీర్చడం, అక్కడ వివిధ అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేలా తీర్చిదిద్దారు. కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి ఈ మూడో విధానం అమలు చేయాలని నిర్ణయించారు. మరోవైపు...పీ4కి భాగస్వాములుగా వ్యవహరిస్తున్న కేపీఎంజీ, మిలాప్, తమ్మడ, భవ్య, భార్గో, ప్రాజెక్ట్ డీప్ సంస్థలు మరింత కీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒక బంగారు కుటుంబానికి అవసరమైతే ఒకరికి మించి మార్గదర్శులు సాయం అందించేలా చూడాలన్నారు.

# రాజధానిపై దుష్ప్రచారాలు నమ్మొద్దు...!





కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసి, ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసిందని, అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది సమయం తమ ప్రభుత్వానికి పట్టిందని నారాయణ వెల్లడించారు. పాత టెండర్లను రద్దు చేయలేదని, .కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదని, న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీలు వేసి వాటన్నింటినీ పరిష్కరించాల్సి రావడంతో ఆలస్యం అయ్యిందన్నారు. గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ చెన్నై, ఐఐటీ హైదరాబాద్ నిపుణులతో కమిటీలు వేశామని, ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు... అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయన్నారు.

**అమరావతిలో పనుల పురోగతిలో వేగం పుంజుకుంది**

నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు నిర్మిస్తుండగా, వాటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది...మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతాయన్నారు. ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు నిర్మిస్తుండగా, వీటిలో 11 టవర్ల నిర్మాణం ఇప్పటికే పూర్తయ్యింది. మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది...భవనాల నిర్మాణాలతో పాటు రోడ్లు,తాగునీరు,డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది. కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన



అన్ని వసతులు కల్పిస్తున్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఎస్ ఆర్ ఎం, విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయని, ముందుగా ఈ రెండు యూనివర్శిటీలు 50 పడకల చొప్పున రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటులోకి వస్తాయన్నారు. అలాగే ఈ రెండు యూనివర్శిటీలు రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటుచేయనున్నాయని వివరించారు. ఇలా అమరావతి నిర్మాణం అన్ని వసతులతో పూర్తి చేస్తున్నామన్నామని మంత్రి నారాయణ మీడియా ప్రతినిధులకు వెల్లడించారు.

**రైతుల ప్లాట్లలో త్వరలో అభివృద్ధి పనులు...**

రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు తిరిగిచ్చిన ప్లాట్లలో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. వర్షాల వల్ల కొంచెం ఇబ్బంది ఉందని..

ఆయా పనులకు ఇప్పటికే టెండర్లు కూడా పూర్తి చేసామని అన్నారు. 360 కిమీ మేర ట్రంక్ రోడ్లు, 1500 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లకు టెండర్లు పూర్తయ్యాయి. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ చెప్పారు.

**సింగపూర్ ప్రభుత్వాన్నీ వేధించిన వైసీపీ**

గత ప్రభుత్వానికి ఒక నగరం నిర్మాణం ఎలా చేయాలో అవగాహన లేదని, 2014-19 మధ్య సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుని, ఆ దేశ ప్రధాని, ఇతర అధికారులతో చర్చించి కమిటీలు వేసి అమరావతి అభివృద్ధి కోసం ముందుకెళ్లాం...రాజధానిలో 1450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42:58 నిష్పత్తిలో కేటాయించాం..

దీనివల్ల అమరావతికి పెద్ద కంపెనీలు, బ్యాంకులు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చేవి. అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టారని మంత్రి నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడికి వెళ్లి మరీ వారిని వేధించారని, దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ సర్కార్ కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయని, శనివారం నుండి ఆరు రోజులపాటు సింగపూర్‌లో ముఖ్యమంత్రి బృందం పర్యటిస్తున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వంపై సింగపూర్ ప్రభుత్వానికి ఉన్న అపవాదును పోగొట్టుకునేలా చంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయని రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు.

# అమరావతిలో వ్యాలీలు కాదు..!

**అమరావతి, జూలై 25 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** మళ్లీ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే అమరావతిలో విధ్వంసం చేసి తీరుతామని వైసీపీ నేతలు సిగ్గు లేకుండా ప్రకటించుకుటున్నారు. చంద్రబాబు నాయుడు ఏఐ, క్వాంటమ్ వ్యాలీ అని అంటున్నారని తాము వస్తే చేపల చెరువులు తవ్వించి అక్వా వ్యాలీ చేస్తామని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రకటించాడు. వైసీపీ ఆఫీసులోనే మీడియాతో మాట్లాడిన ఆయన రాజకీయ దుమారం లేపేలా ఘాటైన వ్యాఖ్యలు చేశారు. క్వాంటమ్ వ్యాలీ గురించి ప్రపంచం అంతా చర్చించుకుంటున్న సమయంలో

సీఎం చంద్రబాబు కేంద్రం ప్రకటించిన నేషనల్ క్వాంటమ్ మిషన్‌ను ఉపయోగించుకుని అమరావతిని కేంద్రంగా చేయడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రపంచ దిగ్గజ టెక్ కంపెనీలను తీసుకు వచ్చి క్వాంటమ్ వ్యాలీ ప్రారంభిస్తూంటే వైసీపీ నేతలు తమ ఫిష్ ఆంధ్రా తెలివి తేటల్ని బయటకు తెస్తున్నారు. గతంలో జగన్ పులివెందులకు ఫిష్ ఆంధ్రా స్టాల్ ఓపెన్ చేసి పులివెందుల ప్రజలు ఇంత ఫ్రెష్ చేపలు, రొయ్యలు తింటారని ఊహించి ఉండరని వ్యాఖ్యానించాడు.

ఆయన మైండ్ సెట్ చూసి చాలా మందికి అప్పుడే మైండ్ బ్లాంక్ అయింది. ఇప్పుడు ఆయన అనుచరులు మాజీ ఎమ్మెల్యేలు కూడా ఇదే మాట చెబుతున్నారు. అసలు క్వాంటమ్ వ్యాలీకి.. అక్వా వ్యాలీకి ఎలా పోలిక పెట్టాలని అనిపించిందో కానీ వారి ట్రాక్ రికార్డును మరోసారి గుర్తు చేసి భయపడేలా చేశాడు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి.

# విశాఖ, విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్ట్ నిర్మాణాలకు వేగంగా అడుగులు





**- కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్,సాఫ్ట్ లోన్ తో ప్రాజెక్ట్ నిర్మాణం**

**- విశాఖ మెట్రో ప్రాజెక్ట్ పనులకు టెండర్ నోటిఫికేషన్ ఇచ్చిన ఏపీఎంఆర్సీఎల్**

**- ప్రాజెక్ట్ డిజైన్ లు,టెక్నాలజీ,పర్యవేక్షణ కొరకు టిప్సా,శిస్ట్రా కన్సల్టెన్సీలతో ఎంఓయూ**

**- మూడేళ్లలో ప్రాజెక్ట్ పూర్తి చేసేలా ముందుకెళ్తున్నాం**

**- విజయవాడ సీఆర్డీఏ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి నారాయణ**

**విజయవాడ, జూలై 25 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** ఏపీలో మెట్రో రైల్ ప్రాజెక్ట్ ల నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. విశాఖపట్నం మెట్రో ప్రాజెక్ట్ పనులకు టెండర్ నోటిఫికేషన్ జారీకాగా, విజయవాడ మెట్రో కు రెండు రోజుల్లో టెండర్ నోటిఫికేషన్ జారీ కానుంది. అయితే మెట్రో రైల్ నిర్మాణానికి సంబంధించిన డిజైన్ లు, సాంకేతిక సహకారం, పనుల పర్యవేక్షణ కొరకు కన్సల్టెన్సీలతో అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ ఒప్పందం కుదుర్చుకుంది. పురపాలక శాఖ మంత్రి నారాయణ సమక్షంలో టిప్సా కన్సల్టెన్సీ, శిస్ట్రా కన్సల్టెన్సీలతో అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణా రెడ్డి ఎంఓయూ కుదుర్చుకుందని విజయవాడలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో మంత్రి నారాయణ మీడియాకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీలో మెట్రో రైళ్లు ఏర్పాటుచేయాలని ఉంది. కానీ గత ప్రభుత్వం మెట్రో రైల్ ప్రాజెక్ట్ లను పక్కన పెట్టేసింది. ప్రస్తుతం ప్రధాన నగరాల్లో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు మెట్రో రైల్ పరిష్కారం అవుతుందని మంత్రి నారాయణ వెల్లడించారు. అందుకే రాష్ట్రంలో విశాఖపట్నం, విజయవాడ మెట్రో ప్రాజెక్ట్ లకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తిరిగి పట్టాలెక్కిస్తున్నామన్నారు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ తో ప్రాజెక్ట్ నిర్మాణం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మొత్తం వ్యయంలో 20 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం,మరో 20 శాతం రాష్ట్ర ప్రభుత్వం, మిగిలిన 60 శాతం సాఫ్ట్ లోన్ తీసుకుని నిర్మాణం చేపడతామన్నారు మంత్రి నారాయణ. విశాఖపట్నంలో ఫేజ్ - 1 లో మూడు కారిడార్లలో 11,498 కోట్ల అంచనాతో నిర్మాణం చేస్తున్నామన్నారు.

కారిడార్ 1 - స్టీల్ ప్లాంట్ గేట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకూ మొత్తం 34.40 కిమీలో 29 స్టేషన్లతో, కారిడార్ 2 ను గురుద్వార నుంచి ఓల్డ్ పోస్టాఫీస్ వరకూ 5.07 కిమీ మేర 6 స్టేషన్లుతోనూ, కారిడార్ 3 లో తాడిచెట్ల పాలెం నుంచి చిన వాల్తేరు వరకూ 6.75 కిమీ మేర 7 స్టేషన్లతో మొత్తం 46.23 కిమీ మేర 42 స్టేషన్లతో ఏర్పాటు చేస్తున్నామన్నారని మంత్రి నారాయణ చెప్పారు. విశాఖపట్నంలో తాటిచెట్లపాలెం నుంచి మధురవాడ వరకూ 20 కిమీ మేర డబుల్ డెక్కర్ లైన్ వస్తుంది.అలాగే మొత్తం 99.75 ఎకరాల భూసేకరణ కొరకు 847 కోట్లు ఖర్చవుతుందన్నారు. విశాఖకు కేంద్ర నిధులు 2018 కోట్లు, రాష్ట్ర నిధులు 2863 కోట్లతో పాటు భూసేకరణ కొరకు 847 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుంది. అయితే రాష్ట్ర నిధులను విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్ మెంట్ అథారిటీ నుంచి తీసుకోవాలని నిర్ణయించామని, మిగిలిన 60 శాతం నిధులు తక్కువ వడ్డీకి రుణాలందించే బ్యాంకుల నుంచి లోన్ తీసుకుంటామన్నారు. విశాఖపట్నం ప్రాజెక్ట్ కొరకు శిస్ట్రా కన్సల్టెన్సీతో ఒప్పందం చేసుకుంది.

విజయవాడలో ఫేజ్ - 1 లో రెండు కారిడార్లలో 10,118 కోట్లతో అంచనాలతో మెట్రో రైల్ నిర్మాణం చేస్తున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. కారిడార్ 1 లో పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి గన్నవరం వరకూ 25.95 కిమీ.లో కారిడార్ 2 లో పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి పెనమలూరు వరకూ 12.45 కిమీ మేర మొత్తం రెండు కారిడార్లలో కలిపి 33 స్టేషన్లతో ఏర్పాటుచేస్తున్నామన్నారు.. .విజయవాడలో రామవరప్పాడు నుంచి ఎనికేపాడు వరకూ డబుల్ డెక్కర్ లైన్ రానుంది. మొత్తం 38.40 కిమీ లలో 91 ఎకరాల భూసేకరణకు 1152 కోట్ల ఖర్చవుతుందని అంచనా. ఇది కాకుండా మొత్తం అంచనా వ్యయం 10,118 కోట్లు. అయితే రాష్ట్ర నిధులను సీఆర్డీఏ నుంచి తీసుకోవాలని నిర్ణయించామని, మిగిలిన 60 శాతం నిధులు తక్కువ వడ్డీకి రుణాలందించే బ్యాంకుల నుంచి లోన్ తీసుకుంటామన్నారు. విజయవాడ మెట్రో ప్రాజెక్ట్ పర్యవేక్షణ,డిజైన్ల కొరకు టిప్సా కన్సల్టెన్సీతో ఒప్పందం చేసుకుంది ఏపీ ఎంఆర్సీఎల్.రెండు ప్రాజెక్ట్ లను మూడేళ్లలో పూర్తి చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఈ ఎంఓయూ కార్యక్రమంలో మంత్రి నారాయణతో పాటుగా ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణా రెడ్డి,టిప్సా, శిస్ట్రా కన్సల్టెన్సీల ఎండీలు పాల్గొన్నారు.

# పెన్షన్‌దారులకు కూటమి ప్రభుత్వం శుభవార్త

చేరుస్తారు. వారికి పెన్సన్ వచ్చేలా చేస్తారు. ఆగష్టులో మొదలైన ఈ పెన్షన్ల కింద, ఒక్కొక్కరికి రూ.4వేల చొప్పున ఇస్తారు. ఇలా ఈ అదనపు వితంతు పెన్షన్ల కోసం రూ.43.66 కోట్లను కేటాయించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఏపీ అర్హులైనవారందరికీ పెన్షన్ అందడం లేదు. దానికోసం కూటమి ప్రభుత్వం సర్వేలు జరిపి, ఒక లిస్ట్‌ను ప్రిపేర్ చేసింది. ఇప్పుడు ఏపీలో పెన్షన్ తీసుకునేవారి సంఖ్య 62,81,768 మంది ఉన్నారు.

అయితే ఇందులో కొంతమంది చనిపోయినవారు, మిస్సింగ్ అయినవారు, విదేశాలకు వెళ్లిపోయినవారు, అందుబాటులో లేని వారు, అనర్హులు దాదాపు 3 లక్షలకు పైనే ఉన్నట్టు కూటమి ప్రభుత్వం చెబుతుంది. వీరందరినీ ఇప్పుడు పెన్షన్ లిస్ట్‌లోంచి తీసేసి... ఆ డబ్బులను ఇప్పుడు వింతతు పెన్షన్ల కింద ఇవ్వాలని కూటమి ప్రభుత్వం చూస్తుంది.

# అమరావతిలో ప్రెస్‌క్లబ్‌కు భూమిని కేటాయించండి

చేశారు. రాష్ట్ర విభజన జరిగిన 10 ఏళ్లు పూర్తయినా ఇప్పటి వరకూ మీడియా ప్రతినిధులకు ప్రెస్‌క్లబ్ లేకపోవడం దురదృష్టకరమని వారు మంత్రితో అన్నారు. అమరావతితో తగిన భూమిని కేటాయించి, దేశంలోనే అత్యున్నత స్థాయిలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సహకరించాలని రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి పి. నారాయణను పాత్రికేయ ప్రతినిధులు కోరారు. అందుకు మంత్రి నాయారణ సానుకూలంగా స్పందిస్తూ.. త్వరలో దీనిపై ఒక నిర్ణయం తీసుకోవడానికి తాను కృషి చేస్తానని సచివాలయ జర్నలిస్టులకు హామీ ఇచ్చారు.

# ఎంపీ మిథున్ రెడ్డికి షాక్..!

**రాజమండ్రి, జూలై 25 (లక్ష్యం ప్రతినిధి) :** ఏపీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి మరోసారి కోర్టులో నిరాశ మిగిలింది. ఈ కేసులో దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణను 29కి కోర్టు వాయిదా వేసింది. దీంతో మిథున్ రెడ్డి మరో నాలుగు రోజులు జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఎదురైంది. మద్యం కుంభకోణం కేసులో ఆయన అరెస్ట్ అయి ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సహాయకుడిని ఏర్పాటు చేయాలంటూ ఇటీవల ఏసీబీ కోర్టు ఇచ్చిన ఆదేశాలపై తాజాగా రాజమండ్రి జైలు సూపరింటెండెంట్ రాహుల్ రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు.

జైలులో ఖైదీలకు సహాయకుల్ని ఏర్పాటు చేసే నిబంధనలు ఏమీ లేవని, కోర్టు ఆదేశాల్లో ఉన్న మార్గదర్శకాలను పునః పరిశీలించాలని ఆయన కోరారు. జైలు నిబంధనల ప్రకారం ఒక ఖైదీ తన పనులు తాను చేసుకోలేని స్థితిలో ఉన్నా, లేదా తీవ్రమైన అనారోగ్యానికి లోనైతే తప్ప ప్రత్యేక సహాయకుడిని నియమించే అవకాశం లేదని, అటువంటి పరిస్థితుల్లో జైలులో ఉన్న మేల్ నర్సింగ్, ఫిమేల్ నర్సింగ్‌లను సహాయ సిబ్బందిని ఉపయోగిస్తామని పిటిషన్లో పేర్కొన్నారు.ఈ కేసులో ముందుగా కోర్టు ఇచ్చిన అనుమతులతో ఎంపీకి జైలులో ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలన్న అంశంపై ఇప్పటికే కొన్ని విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జైలు సూపరింటెండెంట్ ఈ రివ్యూ పిటిషన్ సహాయ సిబ్బందిని ఉపయోగిస్తామని పిటిషన్లో పేర్కొన్నారు. ఈ కేసులో ఎంపీకి జైలులో ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలన్న అంశంపై ఇప్పటికే కొన్ని విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జైలు సూపరింటెండెంట్ ఈ రివ్యూ పిటిషన్ దాఖలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు అయ్యే అవకాశం ఉందా లేదా అనేది ఈ నెల 29న జరిగే విచారణ తర్వాతే స్పష్టత వచ్చే అవకాశముంది.

# ఆయుష్ విభాగంలో 358 పోస్టుల భర్తీకి నిర్ణయం

**అమరావతి, జూలై 25 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** రాష్ట్రంలో ఆయుష్ సేవలను విస్తృతం చేయడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా 358 మంది వైద్యులు, ఇతర సిబ్బందిని వెంటనే నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. 71 మంది డాక్టర్లు, 26 మంది జిల్లా ప్రోగ్రాం మేనేజర్లు, 90 మంది పంచకర్మ థెరపిస్టులతో పాటు మొత్తం 358 మందిని సత్వరమే నియమించడానికి వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనా కాలంలో ఆయుష్ సేవలపై కేలవం రూ.37 కోట్లు మాత్రమే ఖర్చు చేసి ఈ రంగాన్ని నిర్లక్ష్యం చేశారు. దీనికి భిన్నంగా వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ చొరవతో 2024-25 సంవత్సరానికి రాష్ట్రానికి కేంద్రం రూ.83 కోట్లు మంజూరు చేసింది. 2024-25 సంవత్సరానికి కేంద్రం ఆమోదించిన స్టేట్ యానువల్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో 2025-26 సంవత్సరానికి రాష్ట్రంలో ఆయుష్ మిషన్ కింద రూ.250 కోట్ల మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. ఈ స్థాయిలో ఆయుష్ సేవల విస్తరణ జరుగుతున్న నేపథ్యంలో ఈ విభాగంలో సిబ్బంది కొరతపై మంత్రి సమీక్షించి, తక్షణమే 358 పోస్టుల్ని భర్తీ చేయాలని నిర్ణయించారు.

ఇందులో భాగంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఆయుష్ సేవల్ని అందించేందుకు 71 మంది డాక్టర్లను, 26 మంది జిల్లా ప్రోగ్రాం మేనేజర్లను, వారికి సహాయక సిబ్బందిని, 90 మంది పంచకర్మ థెరపిస్టులతో పాటు ఇతర సిబ్బందిని నియమించనున్నారు. వీరిని కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో రాష్ట్ర వైద్య సేవల నియామకాల మండలి ద్వారా ఎంపిక చేస్తారు. మద్యానికి బానిసలైన వారికి కౌన్సిలింగ్ ఇవ్వడానికి ముగ్గురు సైక్రియాట్రిస్టుల్ని కూడా నియమిస్తారు.

# తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పెంపు ఆశలపై.... నీళ్లు చల్లిన సుప్రీం కోర్టు....!

న్యూఢిల్లీ, జూలై 25 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి)లి : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల పెంపుపై సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఈ మేరకు పునర్విభజన చట్టం ప్రకారం నియోజకవర్గాల సంఖ్యను పెంచాలని దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. ప్రొఫెసర్ పురుషోత్తం అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించిన ధర్మాసనం, ప్రస్తుతం డీలిమిటేషన్ చేయడం సాధ్యపడదని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎలాంటి నియోజకవర్గాల పెంపు జరగదని, 2026 జనాభా లెక్కల (సెన్సెస్) అనంతరం మాత్రమే నియోజకవర్గాల పునర్నిర్మాణం పై ఆలోచన జరుగుతుందని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది.

**పిటిషన్ వివరాలు...**

ప్రొ. పురుషోత్తం తన పిటిషన్‌లో 2014 పునర్విభజన చట్టం ప్రకారం, ఏపీకి 50, తెలంగాణకు 60 అసెంబ్లీ స్థానాలు పెంచాలని కోరారు. అయితే సుప్రీంకోర్టు దీనిని తిరస్కరించి, "అంతరాష్ట్ర సమతుల్యత కోసం 2026 వరకూ డీలిమిటేషన్ నిలిపివేయాలని 2002లోనే పార్లమెంట్ నిర్ణయించిందని" గుర్తు చేసింది. ఈ తీర్పు ప్రభావంతో అసెంబ్లీ నియోజకవర్గాల పెంపు కోసం చేస్తున్న ప్రయత్నాలకు తాత్కాలికంగా తుది చెక్ పడినట్లు అయ్యింది. తెలంగాణ, ఏపీ రెండింటిలోనూ ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ స్థానాలే కొనసాగుతాయని తేలిపోయింది.

ప్రస్తుత అసెంబ్లీ స్థానాలు: తెలంగాణ రాష్ట్రంలో 119, ఆంధ్రప్రదేశ్ లో 175 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పుతో 2026 జనాభా లెక్కలు పూర్తయిన తర్వాతే కేంద్రం డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టే అవకాశం ఉంది. అప్పుడే నియోజకవర్గాల సంఖ్యలో మార్పు జరగవచ్చు. ఇది రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థకు సంబంధించిన తీర్పుగా భావించవచ్చు.

## బాపట్లలో ప్లాస్టిక్ నియంత్రణపై దాడులు



బాపట్ల జూలై 25 ( లక్ష్యం న్యూస్)బాపట్ల పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించేందుకు అధికారులు రంగంలోకి దిగారు. ఈరోజు ఉదయం శానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణ ఆధ్వర్యంలో పలు షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా, ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్న షాపులను తనిఖీ చేశారు. ఎక్కడ ప్లాస్టిక్ కవర్లు కనిపించినా, వాటిని స్వాధీనం చేసుకున్నారు. ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తున్న షాపుల యజమానులకు ఇకపై భారీ జరిమానాలు విధించడం జరుగుతుందని శానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణ స్పష్టం చేశారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టాన్ని తగ్గించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని వారు కోరారు.

### అబ్దుల్ కలాం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు



బాపట్ల జూలై 25 (లక్ష్యం న్యూస్) లిఅబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాతకర్లపాలెం లోని ఒక నిరు పేద కుటుంబం కు 10 కేజీలు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ సుభాని హైదరాబాద్, తునుగుంట్ల శ్రీనివాసరావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష,బహదూర్ బాష,షేక్ హాబీబ్,పఠాన్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను విస్మరించిన ఆర్టీసీ

### జనసైనికుల ఆవేదన




బాపట్ల జూలై 25(లక్ష్యం న్యూస్ బాపట్లకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాక సందర్భంగా ఏర్పాట్లు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (%ుూూాూ=ఱ%) అధికారులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను విస్మరించడంపై జనసైనికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి స్వాగత ఏర్పాట్లలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, ఇతర ప్రచార చిత్రాలలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలు లేకపోవడం పట్ల జనసేన కార్యకర్తలు అసంతృప్తి వెలిబుచ్చారు. సంకీర్ణ ప్రభుత్వంలో కీలకమైన హోదాలో ఉన్న పవన్ కళ్యాణ్‌ను ఇలా విస్మరించడం సరికాదని, ఇది ప్రోటోకాల్ ఉల్లంఘన కిందకే వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల జనసేన నాయకులు, కార్యకర్తలు తమ నిరసనను వ్యక్తం చేశారు.

## బాపట్ల ఆర్టీసీని అభివృద్ధి చేయండి




బాపట్ల జూలై 25 ( లక్ష్యం న్యూస్) బాపట్ల ఆర్టీసీని అభివృద్ధి చేయాలని యూనియన్ నాయకులు మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కోరారుబాపట్ల ఆర్టీసీ బస్టాండ్ లో గతంలో 58 సేవలతో వివిధ జిల్లాలకు ప్రముఖ పుణ్యక్షేత్రాలకు బస్సులు తిరిగేవి.. కళకళలాడుతుండే బాపట్ల ఆర్టీసీ బస్టాండ్ నేడు ఆరిపోయే దీపంల ఉంది...బాపట్ల కు అధికారులు,పాలకులు వస్తున్నారు వెళ్తున్నారు తప్ప ఆర్టీసీని అభివృద్ధి చేసే బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు..ప్రస్తుత బాపట్ల ఎమ్మెల్యే,మంత్రి రాంప్రసాద్ రెడ్డి అభివృద్ధి చేయాలని కోరిన యూనియన్ నాయకులు.బాపట్ల జిల్లాలో రేపల్లెకి,చీరలకు,అద్దంకి కి నూతన బస్సులు ఇచ్చారు బాపట్ల కు ఇవ్వలేదు ఎం పాపం చేసుకున్నామో తెలియడం లేదు ఆర్టీసీ నాయకులు సాంబయ్య వాపోయారు

### లోకాయుక్త, హెచ్ఆర్సీ అమరావతిలోనే ఉండాలి

### అమరావతి బహుజన ఐకాస బాలకోటయ్య విజ్ఞప్తి



అమరావతి, జూలై 25 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల కుట్రలో భాగంగా లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ ( హెచ్ఆర్సీ)లను కర్నూలుకు తరలించారని, కృష్ణా రివర్ బోర్డు, తెలుగు అకాడమీ, ఉర్దూ అకాడమీ, ఎస్బిఐ ప్రధాన కార్యాలయాలను విశాఖపట్నం తరలించారని, ఇలా రాజధాని అమరావతి నుంచి తరలించిన అన్ని శాఖలను తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమరావతికి తీసుకొని రావాల్సిన అవసరం ఉందని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుల భాగస్వామ్యంతో ఏర్పడిన అమరావతిని చంద్రబాబు పై ఉన్న రాజకీయ కక్షతో మాజీ ముఖ్యమంత్రి నాశనం చేశారని తెలిపారు. ఒక్కో శాఖను ఇష్టాను సారంగా వివిధ ప్రాంతాలకు తరలించి పరిపాలనా వికేంద్రీకరణ చేస్తున్నట్లు ప్రజల్ని నమ్మించారని పేర్కొన్నారు. రాజధాని అంటేనే పరిపాలనా అంగాలన్నీ ఒక చోట ఉంటాయని అర్థం అని, నాలుగు దిక్కులా నాలుగు శాఖలను విసిరేస్తే అది ప్రజలకు సౌకర్యం ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేయాల్సిన మొదటి పని జగన్మోహన్ రెడ్డి తరలించిన శాఖలను యథావిధిగా వెనక్కి తీసుకురావాలని, ఇప్పటికైనా ఈ పనిని పూర్తి చేయాలని చెప్పారు. లోకాయుక్త, హెచ్ ఆర్ సి తరలింపుకు స్థానిక మంత్రి అడ్డుపడుతున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయని, వీటి తరలింపు చేయని పక్షంలో జగన్ మోహన్ రెడ్డి నిర్ణయం సహేతుకమైన నిర్ణయంగా ప్రజలు భావించే ప్రమాదం ఉందని బాలకోటయ్య అభిప్రాయపడ్డారు.

# ఈవ్ టీజింగ్ పై అవగాహన సదస్సు



బాపట్ల జూలై 25 ( లక్ష్యం న్యూస్)బాపట్ల మండలం ఎస్సై భాగ్యరాజ్ ఆధ్వర్యంలో, 25-07-2025న టీం మరియు %గ్రా%. హై స్కూల్, వేదులపల్లి సంయుక్తంగా మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందిఈ కార్యక్రమం విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన, బాధ్యత, స్వీయరక్షణ, సామాజిక విలువలు, భవిష్యత్‌పై స్పష్టత కల్పించడంలో ముఖ్యపాత్ర పోషించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన EAGAL (Elite Anti Narcotics Group of Law Enforcement) యూనిట్ ఆధ్వర్యంలో, ఈ కార్యక్రమం శిక్షణాత్మకంగా నిర్వహించబడింది. NDPS చట్టం (1985) ప్రకారం గంజాయి, హెరాయిన్, బ్రౌన్ షుగర్, కొకైన్ వంటి మాదకద్రవ్యాలు పూర్తిగా నిషేధితమైనవిగా గుర్తించబడ్డాయి. వీటిని నిల్వ చేయడం, వినియోగించడం లేదా సరఫరా చేయడం నేరం. నిందితులకు 6 నెలల నుండి జీవిత ఖైదు వరకూ శిక్ష విధించే అవకాశం ఉంది. POCSO చట్టం (2012) ప్రకారం 18 సంవత్సరాల లోపు బాలబాలికలపై లైంగిక వేధింపుల నిరోధానికి రూపొందించబడిన చట్టం. అసభ్య వ్యాఖ్యలు, తప్పుడు స్పర్శలు, అశ్లీల వీడియోలు పంపించడం వంటి చర్యలు కఠిన శిక్షలకు దారితీస్తాయి. ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ %-% బ్యాడ్ టచ్ అంశాలపై చక్కటి అవగాహన కల్పించారు. పిల్లలు తప్పుడు స్పర్శకు గురైతే తల్లిదండ్రులు లేదా టీచర్లకు వెంటనే తెలియజేయాలని సూచించారు. అత్యవసర సమయాల్లో 112 నంబర్ ద్వారా పోలీస్, అంబులెన్స్, ఫైర్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. మాదకద్రవ్యాల సమాచారం కోసం 1972 నంబర్‌ను ఉపయోగించవచ్చని, అందిన సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాలికల వివాహాలు చట్టబద్ధంగా నిషేధించబడ్డాయని, ఇవి బాలల ఆరోగ్యానికి, చదువుకు, భవిష్యత్తుకు తీవ్రమైన ముప్పుగా మారతాయని హెచ్చరించారు. సోషల్ మీడియా వాడకంపై కూడా హెచ్చరించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, రీల్స్ వంటి అప్లికేషన్లు పిల్లల సమయపాలనపై, చదువు మీద ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ప్రమాదకర వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ వినియోగాన్ని పరిమితం చేయాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో %ూ×% భాగ్యరాజ్ గారు (వేదులపల్లి పోలీస్ స్టేషన్), %జూూ+ూూ% యూనిట్ నుండి హెడ్ కానిస్టేబుళ్లు దుర్గాప్రసాద్ గారు, సురేష్ గారు, %గ్రా%. హై స్కూల్ హెడ్‌మాస్టర్ శ్రీ జయరాజు గారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం పిల్లలు మాదకద్రవ్యాల బారిన పడకుండా, చట్టాలపై అవగాహన కలిగి, నైతికత కలిగిన బాధ్యత గల పౌరులుగా ఎదిగేలా చేయడం. పోలీస్ శాఖ మరియు విద్యాసంస్థలు కలిసి ఈ సందేశాన్ని ప్రతి విద్యార్థికి చేరవేయాలని సంకల్పించారు.

# శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్న దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.



### ఆలయ అభివృద్ధి, భద్రత, భక్తుల సౌకర్యాలపై పలు సూచనలు.

పెందుర్తి లక్ష్యం ప్రతినిధి జూలై 25.వీటి శాఖపట్నం : దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. మంత్రి కి దేవస్థాన కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, ఆలయ అధికారులు మరియు దేవాదాయ శాఖ అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దేవాదాయ శాఖ మంత్రి ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసి, అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేద పండితుల వేద ఆశీర్వచనము పొందారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమగ్ర సమాచారం కోరిన మంత్రి , ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని హామీ ఇచ్చారు. భక్తుల భద్రత, ఆలయ పరిసరాలలో పారిశుధ్యంపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. అన్నదాన పథక నాణ్యత, క్యూలైన్ ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలంటూ అధికారులకు సూచనలు చేశారు. ప్రత్యేక పూజల సమయంలో సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదని, దర్శనంలో సౌలభ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. భక్తుల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. ఆలయ ఆస్తుల పరిరక్షణకు సంబంధించి ఖచ్చితమైన నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానంతో ఆలయ అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని మంత్రి ప్రస్తావించారు. ఆలయ సేవలో ఉన్న సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, దేవాలయాల భద్రత కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఉత్సవాల సమయంలో భద్రత పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. "ఐ.వి.ఆర్.యస్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత దేవాలయాల్లో పరిస్థితులు మెరుగుపడుతున్నాయి. గిరి ప్రదక్షిణ ఘనంగా జరిగింది. దేవాలయాల్లో ఉన్నత ప్రమాణాలు నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. దేవాదాయ శాఖ కమిషనర్ పరిధిలోని ఆలయ పాలకవర్గాల నియామక ప్రక్రియ ప్రారంభమైంది" అని మంత్రి స్పష్టంగా పేర్కొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడుతున్న కూటమి ప్రభుత్వ నేతలు..... రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.





(లక్ష్యం ప్రతినిధి కారంపూడి)మండల కేంద్రమైన కారంపూడి తో పాటు మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ తో కలసి శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా కారంపూడి లోని మాచర్ల రోడ్ లో గల ఎస్సీ కాలనీలో 15 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆ కాలనీలోనే ముగ్గురు నేతలు సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా అక్కడ ప్రజలను కలుసుకొని సమస్యలను తెలుసుకుని తాను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు. అనంతరం మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో కారంపూడి రోడ్ లో గల బీసీ కాలనీలో ఒడియ రాజుల కొరకు 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలో ముస్లింల కొరకు 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాలు కూడా శంకుస్థాపన చేసిన అనంతరం,మంత్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైఎస్ఆర్సిపి పరిపాలనలో చేసిన అప్పుల వలన రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కొంచెం ఆలస్యమైంది కానీ, అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మాత్రం ఆగనివ్వకుండా కూటమి ప్రభుత్వం మంచి పరిపాలన అందిస్తూ ముందుకు సాగుతుందని వివరించారు. గత పరిపాలనలో జరిగిన వినాశనాన్ని సరిచేసుకుంటూ సూపర్ సిక్స్ లోని హామీలను అన్నిటినీ నెరవేర్చడానికి మన ముఖ్యమంత్రి ఎంతో కష్టపడుతున్నారని, ప్రజలందరూ కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాన్ని ఆశీర్వదించాల్సిందిగా కోరారు. స్థానిక శాసనసభ్యులు బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ కుల మతాలు అతీతంగా అందరి కోరికలను తీర్చడానికై కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఎంతో కష్టపడుతున్నారని చెప్పారు,. ఎన్నికల సమయంలో మేము ఇచ్చిన హామీల్లో భాగంగా అన్ని వర్గాలకు కమ్యూనిటీ హాల్స్ ను నిర్మిస్తున్నామని చెప్పారు. అలాగే ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందెలా కృషి చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ప్రత్యేక ఉచిత బస్సుల సౌకర్యాన్ని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టబోతున్నాడని చెప్పారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో పంగులూరి పుల్లయ్య, పంగులూరు అంజయ్య, గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య, గోళ్ళ సురేష్ యాదవ్, కటికల బాలకృష్ణ, బొమ్మిన శేషగిరిరావు, రామావత్ సరస్వతి బాలునాయక్, పలిశెట్టి రాఘవ నాయుడు, జనసేన నాయకులు భూసా రామాంజనేయులు, కేసనపల్లి కృష్ణ, బిజెపి నాయకులు శెట్టి హనుమంతరావు ఇంకా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బహుజన ఉద్యమాల ఉపాధ్యాయులు ఉ. సా.5వ వర్ధంతి ఘన నివాళులు

### నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ...




గుంటూరు జులై 25 లక్ష్యం ప్రతినిది బహుజనఉద్యమనేత సామాజిక తత్వవేత్త ఉద్యమాల ఉపాధ్యాయులు ఉ సాంబశివరావు(ఉ సా) 5వ వర్ధంతి సందర్భంగా గుంటూరు స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ ఆధ్వర్యంలో బిసి బహుజన ప్రజా సంఘాల నేతలు ఉ సాంబశివరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం అయినది ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య నాయిబ్రాహ్మణ కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలోని ఉద్యమాల బాట పట్టి కులాంతర వివాహాలకు ప్రాధాన్యత ఇచ్చి కుల వర్గ లింగ మరియు ప్రాంతాలకు అతీతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో బీద వర్గాల పక్షాన అలుపెరగని పోరాటం చేసి సామాజిక న్యాయం కోసం జీవితకాలం పరితపించిన గొప్ప మేధావి రచయిత కవి గాయకుడు ఉద్యమాల ఉపాధ్యాయులు ఉ సా అని కొనియాడారు. బహుజనజన మహాసభ కేంద్ర కార్యదర్శి జి ఆర్ భగత్ సింగ్ మాట్లాడుతూ నాయీబ్రాహ్మణ కుటుంబంలో పుట్టినప్పటికీ బహుజన పేద వర్గాల పక్షాన అనేక మారణకాండ కారంచేడు చుండూరు వేంపేట లక్ష్మీపేట సంఘటనలలొ కీలకపాత్ర వహించి అలుపెరగని పోరాటాలు చేసిన గొప్ప మహోన్నత శక్తి అని బహుజన ఉద్యమాలకు ఉపాధ్యాయులుగా నిలిచారని ఆయన ఆశయాలను కొనసాగించటమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు. రజక జనసేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉసా జీవితకాలం న్యాయ పోరాటాలు కొనసాగిస్తూ కుల వర్గం రహిత సమాజం కోసం సమానత్వం కోసం రాజ్యాధికారం దిశగా అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సిద్ధాంతకర్త ఉసా అని పేర్కొన్నారు. ఉసా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి ప్రసంగించిన వారిలో పూలే అంబేద్కర్ పెరియార్ జాషువా లిటరేచర్ కోఆర్డినేటర్ బత్తుల విల్సన్ చార్వాక యువజన సంఘం అధ్యక్షులు డేవిడ్ విలియమ్స్ నాయీబ్రాహ్మణ సౌందర్య శాలల సంక్షేమ శాఖ గుంటూరు అర్బన్ కమిటీ ఉపాధ్యక్షుడు పి శ్రీమన్నారాయణ వి సి కె పార్టీ మహిళా అధ్యక్షురాలు కె జయ సుధ ఆర్.పి.ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి విప్పర్ల ముత్తయ్య దళిత సేన సేవాదళ్ అధ్యక్షులు నల్లపు నీలాంబరం పిడిఎం రాష్ట్ర నేత వై వెంకటేశ్వరరావు జిల్లా అధ్యక్షులు డి సుధాకర్ బీసీ చైతన్య సమితి రాష్ట్ర నాయకులు చిరతనగండ్ల వాసు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బత్తుల అనిల్ గొట్టిపాడు ప్రకాష్ అనేకమంది ఉద్యమకారులు ఉన్నారు.

## ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వానికి...

# నాయకుడికి అండగా నిలిచి రాష్ట్రాభివృద్ధికి సహకరించండి : ప్రత్తిపాటి

**- పేదలు ఆర్థికంగా బలపడాలంటే సుదీర్ఘకాలం చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉండాలి :ప్రత్తిపాటి.**

**- అమరావతి.. పోలవరం పూర్తిచేసి.. ప్రజలకు మంచి చేయాలని చంద్రబాబు తపన పడుతుంటే, జగన్ దుష్ప్రచారం చేస్తున్నాడు : ప్రత్తిపాటి.**

**- ప్రజల సంతోషాన్ని సహించలేని జగన్, తన అవినీతిమీడియాలో ప్రభుత్వంపై, పథకాలపై బురద జల్లుతున్నాడు : ప్రత్తిపాటి.**




చిలకలూరిపేట జూలై 25 (లక్ష్యం న్యూస్)::చంద్రబాబు అనుభవం.. అవగాహనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న గట్టి నమ్మకంతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉన్నారని, ఒకే ప్రభుత్వం.. ఒకే నాయకుడు అధికారంలో ఉంటే ప్రజలు ఆర్థికంగా బలపడటంతో పాటు.. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ఆయన నాదెండ్ల మండలం సాతులూరు, చందవరం గ్రామాల్లో పర్యటించారు. జోరువర్షంలోనూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్తిపాటి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. జగన్ తన అవినీతి మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాడు ప్రజల సమస్యలు పరిష్కరించి.. వారికి మేలుచేయాలని చంద్రబాబు తపన పడుతుంటే.. జగన్ తన అవినీతి మీడియాలో ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక్క ఛాన్స్ అని నమ్మి జగన్ ను గెలిపించినందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అమరావతి.. పోలవరం నిర్మాణాలు, రాష్ట్రాభివృద్ధి నిలిచిపోయిందన్నారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలు గమనించి, తమ బిడ్డల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రత్తిపాటి కోరారు. చంద్రబాబు కష్టాన్ని గుర్తించి, అభివృద్ధి కోసం ఆయన పడుతున్న ఆరాటాన్ని ప్రజలు అర్థంచేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. జగన్ వెయ్యి పింఛన్ ఐదేళ్లు పెంచితే.. చంద్రబాబు ఒకేసారి పెంచి, మాట నిలబెట్టుకున్నారుఒక్క సాతులూరులోనే నెలకు రూ.47లక్షల పింఛన్లు ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్న ప్రత్తిపాటి... రూ.1000 పింఛన్ పెంచడానికి జగన్ కు ఐదేళ్లు పట్టిందన్నారు. చంద్రబాబు ఒకేసారి వెయ్యి పెంచి, పింఛన్ల సొమ్ము మొత్తం ఒకేసారి అందించారన్నారు. తల్లికి వందనం సాయం తన నలుగురు బిడ్డలకు ఇచ్చారని ఒక తల్లి చెప్పిందని, ఆమె కళ్లల్లో సంతోషం చూశాక చాలా ఆనందం కలిగిందన్నారు. త్వరలోనే అన్నదాతా సుఖీభవ కింద రైతులకు రూ.20వేల ఆర్థిక సాయం అందనుందన్నారు. ఆగస్ట్ 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి రానుందని, తర్వాత నిరుద్యోగ భృతి అందివ్వడంతో ప్రభుత్వ హామీలు అన్ని అమలయినట్టేనన్నారు. ఆడబిడ్డ నిధి హామీని కూడా ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందని.. ఆర్థిక సమస్యల వల్ల పీ-4 ద్వారా అమలుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, కందుల రమణ, గట్టినేని రమేష్, ఇనగంటి జగదీష్, వెంకటరామిరెడ్డి, భాస్కరరెడ్డి, కొండా రెడ్డి, ప్రకాశం, శోభారాణి, నర్నే కోటయ్యస్వామి, జంపని వసంతరావు, నార్నె శ్రీనివాసరావు, కమ్మ శ్రీనివాసరావు, ఐనవోలు రాధ, బయ్యన శ్రీనివాసరావు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.

# విశాఖ జోన్ 8 లోపలు అభివృద్ధి పనులను ప్రారంభించిన నగర మేయర్



విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి జూలై 25.విశాఖపట్నం : నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన 8 వ జోన్ 96వ వార్డ్ పరిధిలోని పలు ప్రాంతాలలో జీవీఎంసీ నిధుల తో నిర్మించిన సుమారు రూ.142.60 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ వార్డుల అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, వార్డులోని ప్రగతి నగర్, లక్ష్మీ నగర్, దాడి అప్పారావు కాలనీ, అయ్యప్ప స్వామి గుడి, రాతి చెరువు తదితర ప్రాంతాలలో జీవీఎంసీ నిధుల తో సుమారు రూ.142.60 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, సీసీ కాలువలు, సిసి కల్వర్టులు, ఎస్ డబ్ల్యూ కాలువలను ప్రారంభించామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగర అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని విశాఖ నగరాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు, జోనల్ కమిషనర్ బి.హేమావతి, పర్యవేక్షక ఇంజనీరు శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, ఉప కార్య నిర్వహణ ఇంజనీరు ప్రవీణ్, జీవీఎంసీ సిబ్బంది వార్డు అధ్యక్షులు పి రాజేంద్రప్రసాద్, హెచ్. రామకృష్ణ , శరగడం రాము , శరగడం శంకర్రావు, ఆళ్ల రమేష్ కిల్లి రమేష్, ఆళ్ల రాము మాజీ గౌరవ సంఘం అధ్యక్షులు శరగడం నరసమ్మ ఆల త్రినాధ్, ఆళ్ల గణబాబు, అంబిక గణేష్, శరగడం బుజ్జి అచ్చి రామకృష్ణ, నరవ అచ్చిబాబు కూటమి సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తాము - ఎమ్మెల్యే గళ్ళా

**కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు జులై 25 లక్ష్యం ప్రతినిధిఆంధ్రప్రదేశ్ లో ఉన్న మహిళలను ఆర్థికముగా ఆదుకొని, వారిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలనే లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు ఏటి అగ్రహారం శ్రీరామ్ నగర్ లో ఉన్న సచివాలయ బిల్డింగ్ లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతుల కేంద్రాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రారంభించారు. . ఈ సందర్భముగా శిక్షణ కేంద్రానికి వచ్చిన మహిళలతో ఎమ్మెల్యే ముచ్చటించి, వారి కుటుంబ ఆర్థిక స్థితిగతుల గురించి ఆరా తీశారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ మరియు ఎన్డీయే కూటమి ప్రభుత్వం మహిళల పక్షపాత ప్రభుత్వం అని, మహిళా సాధికారత కోసం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. దేశంలోనే తొలిసారి డ్వాక్రా సంఘాలు స్థాపించి, మహిళలకు చంద్రబాబు నాయుడు చేయూతనందించారని, నేడు మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు అవ్వాలనే లక్ష్యంతో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, శిక్షణ అనంతరం వారందరు ఒక్క బృందంలాగా తయారయ్యి, ఒక పరిశ్రమ స్థాపించేలాగా చొరవ తీసుకుంటున్నామని, ఈ శిక్షణ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగుతుందని, శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సుమారు రూ.6,000 విలువైన కుట్టు మిషన్లు ఉచితంగా ఇవ్వనున్నామని, ఈ పథకం ద్వారా మహిళలు స్వయం ఉపాధిని పొందడమే కాకుండా, వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి ఆర్థికంగా స్థిరపడవచ్చని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# ఎస్‌బీఎఫ్ఏపీ 2.0 విధానంతో బ్లూ ఎకానమీలో ఉపాధి

**లోక్‌సభలో ఎంపీ లావు**

**శ్రీకృష్ణదేవరాయలు ప్రశ్నకు కేంద్రం సమాధానం**



ఎస్‌బీఎఫ్ఏపీ (షిప్‌బిల్డింగ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ పాలసీ) 2.0 విధానాన్ని సమయానుకూలంగా ప్రారంభించటం, 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యాన్ని వేగవంతం చేయడమే కాకుండా బ్లూ ఎకానమీలో ఉపాధిని మరింతగా ప్రోత్సహిస్తుందని కేంద్రం పేర్కొంది. పార్లమెంట్ సమావేశాల్లో భారత నౌక నిర్మాణ ఆర్థిక సహాయ విధానం పురోగతిపై నరసరావుపేట ఎంపీ, టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు లేవనెత్తిన ప్రశ్నకు సంబంధిత మంత్రిత్వ శాఖ కేంద్ర మంత్రి సమాధానమిచ్చారు. తీరప్రాంత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు ఎస్‌బీఎఫ్ఏపీ 2.0 విధానం ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం అమలు చేయనున్న నౌకా నిర్మాణ ఆర్థిక సహాయ విధానం ఎస్‌బీఎఫ్ఏపీ 2.0 ఇంకా అధికారికంగా ఆమోదించబడకపోయినా, ఇప్పటివరకు రూ.499.61 కోట్లు ఇప్పటికే విడుదల చేయబడి 177 నౌకలకు ఆర్థిక సహాయం అందించబడిందని తెలియజేసింది. ఇది దేశీయ నౌకా నిర్మాణ పరిశ్రమను బలపరచడంలో ఓ గొప్ప పురోగతిని వెల్లడించింది. ప్రైవేట్ నౌకా నిర్మాణ శాలలు కూడా దీనివల్ల ప్రయోజనం పొందుతున్నాయని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని సెంబ్‌మరైన్ కాకినాడ సంస్థకు చెందిన 2 నౌకలకు ఆర్థిక సహాయం అందించబడటం హర్షణీయ విషయమన్నారు. యూరోప్, యూఏఈ, మారిషస్ దేశాలకు 19 నౌకలు ఎగుమతి చేయడం ద్వారా భారత్ యొక్క సముద్ర పరిరక్షణ సామర్థ్యం ప్రపంచానికి ప్రదర్శించబడుతోందని సంబంధిత మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

### శ్రావణమాస సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాల బ్రోచర్ను ఆవిష్కరించిన ఈవో హరిప్రసాద్



తెనాలి జులై25(లక్ష్యం న్యూస్) పవిత్ర శ్రావణమాసం పురస్కరించుకుని స్థానిక షరాఫ్ బజార్ లోని శ్రీ సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో 108 సార్లు శ్రీ గోవిందనామాలు పారాయణ, శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈ.వో హరి ప్రసాద్ తెలిపారు.శుక్రవారం ఆలయ ప్రాంగణంలో కార్యక్రమం బ్రోచర్ ను ఆవిష్కరించి.ఈ సందర్భంగా ఈ.వో. హరి ప్రసాద్ మాట్లాడుతూ పరమ పవిత్రమైన శ్రావణమాస సందర్భంగా శ్రావణమాసంలోని ఐదు శనివారాలు ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.108 సార్లు శ్రీ గోవింద నామాలు పారాయణ శ్రీ హనుమాన్ చాలీసా పారాయణలో భక్తులు విశేషంగా పాల్గొని జయప్రదం చేసి స్వామి ఆశీస్సులు పొందాలన్నారు. అర్చకులు మాట్లాడుతూ ఎంతో విశిష్టత కలిగిన శ్రావణమాసంలోని ఐదు శనివారాలు కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్తుతిస్తూ 108 సార్లు శ్రీ గోవింద నామాలు పారాయణ,భవిష్యత్తు బ్రహ్మగా పిలిచే శ్రీ ఆంజనేయ స్వామిని ఆరాధిస్తూ శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ చేయడం జరుగుతుందని తెలిపారు.ఆధ్యాత్మిక సేవయే పరమావధిగా స్థాపించిన శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్టు, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సంకీర్తన బృందం సంయుక్త నేతృత్వంలో జరిగే కార్యక్రమంలో భక్తుల విశేషంగా పాల్గొని పారాయణం జయప్రదం చేయాలని పేర్కొన్నారు. భక్తులు ఎన్నిసార్లు అయినను పారాయణలో పాల్గొనవచ్చున్నారు. కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి ,కిరణ్, ట్రస్టు సభ్యులు రామానుజ దాసులు పాల్గొన్నారు.

### అవగాహనతోనే ఆరోగ్యం - మలేరియా అధికారి శ్రీ కంఠ ఉమాకాంత్




తెనాలి జూలై 25(లక్ష్యం న్యూస్)తెనాలి పట్టణం స్థానికమారీస్ పేటలోని మఠంబజారులో మునిసిపల్ఎలిమెంటరీస్కూల్ నందుపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రంగిశెట్టి నగరాజకుమారి సహాయ సహకారాలతో డెంగ్యూ నివారణ మాసోత్సవము, ఫ్రైడే డ్రై డేను పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులకు దోమలు వాటి రకాలు వాటి ద్వారా వ్యాపించి వివిధ రకాల వ్యాధులను గురించి వివరించారు.ఈ సందర్భంగా తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ నిలకడగా ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెట్టి వాటి సంతతిని ఉత్పత్తి చేసుకొనుట ద్వారా దోమల ద్వారా వ్యాపించే మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా,మెదడువాపు, బోదకాలు,వంటి వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నాయని, కనుక ప్రజలు ఇంటి లోపల ఇంటి బయట నీటి నిల్వలు లేకుండా చూసుకొనవలెనని కోరారు. దోమలు గుడ్లు పెట్టిన దగ్గర నుంచి పెద్ద దోమలుగా మారటానికి 8 నుంచి 10 రోజుల సమయం పడుతుందని కనుక ప్రజలు వారానికి కనీసం ఒక్కసారైనా నీటి నిల్వలను మార్చుకోవాలని నీటినిలువలపై మూతలు పెట్టుకోవటం ద్వారా దోమల ఉత్పత్తిని తగ్గించవచ్చునని తద్వారా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు.ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి నందు అధిక ఉష్ణోగ్రత, కండరాలనొప్పులు,కనుగుడ్లు వెనుకనొప్పి,శరీరముపైదద్దుర్లు ఉండుట కొన్ని సందర్భాలలో ముక్కునుండి చిగుళ్ళ నుంచి రక్తం కారుట మూత్రము ఎర్రగా వచ్చుట మలమునలుగా వచ్చుట వంటి లక్షణాలు కనబడతాయని ప్రజలు జ్వరము వచ్చిన వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించడం ద్వారా నిర్ధారణ పరీక్షలు చేయడమే కాక ఉచితంగా మందులను కూడా పంపిణీ చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రఆరోగ్య విస్తరణాధికారిఅందె బాలచంద్రమౌళికె.భవ్య,ఎం.వైష్ణవి, షేక్ షాహినా, మలేరియా సిబ్బంది షేక్ నవీద్, సంకాశరత్ బాబు హెల్త్ సెక్రటరీస్ వాణి,ఆశాకార్యకర్త నర్రాభూలక్ష్మిపాఠశాలవిద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**నేటి నుండి ఆలయంలో శ్రావణ మాస పూజా మహోత్సవాలు ప్రారంభం**

**జ్యోతి ప్రజ్వలన చేసి శ్రావణ మాస పూజా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ**



విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి జూలై 25.విశాఖపట్నం :ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమ్మవారి గర్భాలయంలో పసుపు, కుంకుమ మరియు పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు.అభిషేకం అనంతరం అమ్మవారికి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారి చేతుల మీదగా హారతి అందజేశారు. అనంతరం మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి శ్రావణ మాసంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతోపూజలు నిర్వహిస్తారని,ప్రతి ఒక్కరి పైన అమ్మవారి కరుణ కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆలయం మరింత అభివృద్ధి తో పాటు పలు సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక ఉప కమిషనర్, కార్యనిర్వహణ అధికారి శ్రీమతి శోభారాణి, ఈ ఈ సిహెచ్ రమణ, ఏ ఈ ఓ రాజేంద్ర తో పాటు పలువురు కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, ఆలయ మాజీ ఛైర్మెన్, మాజీ ఆలయ కమిటి సభ్యులు, టిడిపి,జనసేన,బిజెపి నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### పుట్టిన చోటే శిశువులకు ఆధార్!




బాపట్ల జులై 25 (లక్ష్యం న్యూస్)చిన్నారులకు ఆధార్ తీసుకోవడానికి తల్లిదండ్రులు పడే కష్టాలకు స్వస్తి పలికేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టింది. పుట్టిన వెంటనే శిశువులకు ఆధార్ జారీ చేయాలని నిర్ణయించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రత్యేకంగా శిశు ఆధార్ సేవా కేంద్రాలు ప్రారంభించింది. జనన ధ్రువపత్రం, వేలిముద్రలు తీసుకుని అక్కడికక్కడే ఆధార్ కార్డు జారీ చేస్తారు.

## రేషన్ షాపులను తనిఖీ చేయండి

## పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్



నరసరావుపేట జులై 25 (లక్ష్యం న్యూస్)::పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్, పల్నాడు జిల్లా లోని పౌర సరఫరాల డిప్యూటీ తహసిల్దార్లు మరియు %ఁ్రా+% డిస్ట్రిబ్యూటర్ ల తో "రేషన్ కార్డుదారుల %×ఎ=ూ జూాూ% నందు రేషన్ పంపిణీ పై వ్యతిరేకత వ్యక్తం చేసియున్న మరియు దీపం-2 లబ్దిదారుల నుండి డెలివరి బాయ్స్ రసీదు లో ఉన్న రేటు కంటే ఎక్కువగా వసూలు చేయుట మరియు వారితో దురుసుగా ప్రవర్తించుట గురించి డా., బి.ఆర్. అంబేద్కర్ (%ూ+=ూ%) హాలు నందు సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశము నందు శ్రీయుత జిల్లా జాయింట్ కలెక్టర్ వారు మాట్లాడుతూ జిల్లాలో రేషన్ పంపిణీ విషయమై కార్డుదారులకు రేషన్ పంపిణీ సరిగా చేయడం లేదని, డీలర్లు కార్డుదారులతో దురుసుగా సమాధానం చెబుతున్నారని %×ఎ=ూ% ద్వారా ఫిర్యాదులు అందియున్నవని, వాటిని పునరావృతం రాకుండా డిప్యూటీ తహసిల్దార్లు ప్రతి రేషన్ షాపును తనిఖీ చేసి సంబంధిత కార్డుదారులను విచారించి తగు చర్యలు తీసుకొని నివేదిక సమర్పించాలని ఆదేశించియున్నారు. %ఁ్రా+% డిస్ట్రిబ్యూటర్ లను కూడా వారి గ్యాస్ డెలివరి బాయ్స్ ను అదనపు డబ్బు వసూలు చేయకుండా తగు ఆదేశములు చేయాలని లేని యెడల వారిపై కఠిన చర్యలు తీసుకొనవలేనని ఆదేశించియున్నారు. లేనియెడల వారి బి-ఫారం లైసెన్స్ రద్దు చేయబడునని హెచ్చరించియున్నారు. ఈ సమావేశము నందు శ్రీయుత జిల్లా పౌర సరఫరాల అధికారి పల్నాడు పాల్గొనియున్నారు.

### వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు ను మర్యాదపూర్వకంగా కలిసిన పిల్లి కోటి..

చిలకలూరిపేట జూలై 25 (లక్ష్యం న్యూస్):చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన పిల్లి కోటేశ్వరరావు ( కోటి ), మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గా ఎన్నికైన పిల్లి కోటిని ప్రత్తిపాటి పుల్లారావు, వివిధ హోదాల్లోని నాయకులు సత్కరించి అభినందించారు, పిల్లి కోటి మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ టిడిపి కరీముల్లా, పిల్లి కోటి కుటుంబ సభ్యులు, స్నేహితులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శనివారం 26 జూలై 2025

## వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు ను మర్యాదపూర్వకంగా కలిసిన పిల్లి కోటి..



చిలకలూరిపేట జూలై 25 (లక్ష్యం న్యూస్):చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన పిల్లి కోటేశ్వరరావు ( కోటి ), మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గా ఎన్నికైన పిల్లి కోటిని ప్రత్తిపాటి పుల్లారావు, వివిధ హోదాల్లోని నాయకులు సత్కరించి అభినందించారు, పిల్లి కోటి మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ టిడిపి కరీముల్లా, పిల్లి కోటి కుటుంబ సభ్యులు, స్నేహితులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నో సంవత్సరాల కల నెరవేర్చిన కూటమి ప్రభుత్వం

### కూటమి ప్రభుత్వానికి రచ్చమల్లపాడు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు



వెల్దుర్తి : జూలై 25 శుక్రవారం ( లక్ష్యం న్యూస్)వెల్దుర్తి మండలం రచ్చమల్లపాడు గ్రామానికి పోవు ప్రధాని రహదారి కి రూ. 1 కోటి, 30 లక్షల నిధులతో నూతనంగా నిర్మాణానికి శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఏపీ గౌరవ రోడ్లు మరియు భవనాల శాఖ మాత్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి మాచర్ల శాసన సభ్యులు గౌరవ శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు గౌరవ శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్, శంకుస్థాపన లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజాదర్బార్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే మద్దులూరి



చీరాల జూలై 25 ( లక్ష్యం న్యూస్) నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో స్వయంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసేందుకు ప్రజా దర్బార్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు. బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు కూడా పని చేయాలని ఈ సందర్భంగా సూచించారు. రానున్న రోజుల్లో చీరాల నియోజకవర్గంలోని అన్నీ గ్రామాలు మరియు పురపాలక సంఘం అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. నేడు చేపట్టిన ప్రజా దర్బార్ కు 210అర్జీలు రాగా, పెన్షన్ మంజూరుకు 40 అర్జీలు, ఇళ్ల స్థలాలు కావాలని170 అర్జీలు వచ్చాయి. ఈనాటి కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది ద్వారా మంజూరైన చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



పెందుర్తి లక్ష్యం ప్రతినిధి జూలై 25.విశాఖపట్నం :పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో పెందుర్తి నియోజకవర్గంలో ఇటీవల అనారోగ్యానికి గురై ప్రవేట్ వైద్యం చేయించుకొని ఆరోగ్యశ్రీ పథకంలో అనర్హులైనటువంటి పేద కుటుంబ సభ్యులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 4,74,565 రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు

సీఎం సహాయనిది చెక్కులు తీసుకున్న వారి వివరములు

1. కొరుపోలు సన్నారావు , జీవీఎంసీ 97వ పులగానివానిపాలెం
   1,34,480 లక్షల రూపాయలు
2. కలిగి నారాయణమ్మ , సరిపల్లి గ్రామం, 1,40,085 లక్షల రూపాయలు
3. అందిబోయిన ఎన్ని దేవకీ , సబ్బవరం మండలం అమృత పురం గ్రామం 20,00,00

ఈ యొక్క కార్యక్రమంలో శాసనసభ్యులు పాటు సబ్బవరం మండలం అమృతపురం గ్రామం ఎంపీటీసీ శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు కర్రి కనకరాజు, సరిపల్లి గ్రామ ఎంపీటీసీ గొల్లవిల్లి రమణ ,పెందుర్తి సీ హేచ్ సి మెంబర్ రాపర్తి నందు , జగన్మోహన్ పాత్రుడు , ఆర్ఎస్ నాయుడు , రాపర్తి కిషోర్ ,రమేష్ , నేటిపల్లి మహేష్ , బలిసిపోయిన రాము, మెడిశెట్టి అప్పారావు, అంబటి వెంకటేశ్వరరావు పెందుర్తి మండలం నాయకులు కార్యకర్తలు మరియు వీర మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఏపీకి వచ్చే పర్యాటకులకు చెరగని ముద్ర వేయాలి

### ట్యాగ్‌లైన్.. ఆకర్షించే థీమ్ సిద్ధం చేసేలా ప్రణాళికలు..

### సెప్టెంబర్ లో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహణకు సన్నాహాలు

### రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ

### ప్రపంచస్థాయి ఈవెంట్లను యాక్సెస్ చేయడానికి అవసరమైన అవకాశాల పరిశీలన

### ఏపీ పర్యాటక శాఖ కార్యాలయంలో మాస్టర్ కార్డు వర్క్ షాప్ లో కీలక నిర్ణయాలు



విజయవాడ, జూలై 25 (లక్ష్యం ప్రతినిధి) : విభిన్న పర్యాటక ప్రక్రియల ద్వారా ఏపీకి వచ్చే పర్యాటకులకు అమూల్యమైన అనుభవాలు కల్పించడం, సాధారణ క్షణాలను అసాధారణ కథలుగా మలిచే సదుద్దేశంతో ప్రతి అమూల్యమైన అనుభవం జీవితకాలం నిలిచే జ్ఞాపకాలను సృష్టించడానికి విజయవాడ ఆటోనగర్ లోని ఏపీ పర్యాటక శాఖ కార్యాలయంలో శుక్రవారం మాస్టర్ కార్డు వర్క్‌షాప్ జరిగింది. మాస్టర్ కార్డు వర్క్ షాప్ ద్వారా రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, మార్గదర్శకాలు, విభిన్న పర్యాటక ప్రక్రియల ద్వారా పర్యాటకులకు అమూల్యమైన అనుభవాలు అందించేందుకు అవసరమైన విధానాలు రూపొందించడం, కార్డు హోల్డర్ల అభిరుచులు, ప్రపంచస్థాయి ఈవెంట్లను యాక్సెస్ చేయడానికి అవసరమైన అంశాలపై కీలక చర్చలు జరిగాయి. భవిష్యత్ అంతా టూరిజందే అని పేర్కొని అందుకు తీసుకోవాల్సిన చర్యలను సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి కందుల దుర్గేష్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ లు నిర్దేశించిన నేపథ్యంలో ఆ దిశగా పర్యాటక శాఖ కసరత్తు ప్రారంభించింది. ఈ క్రమంలో రాష్ట్ర పర్యాటక రంగానికి అద్భుతమైన ట్యాగ్‌లైన్, మంచి థీమ్ సిద్ధం చేసే అంశంపై చర్చించింది.. త్వరలోనే సంబంధిత ట్యాగ్ లైన్ సిద్ధం చేసి సెప్టెంబర్ లో జరిగే ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించాలని మాస్టర్ కార్డు వర్క్ షాప్ లో అధికారులు ప్రతిపాదించారు. రాష్ట్ర సాంస్కృతిక, ఇతర మంత్రిత్వ శాఖ అధికారులతో సంబంధాలను సులభతరం చేయడం, ప్రభుత్వ యాజమాన్యంలోని ఛానెల్‌లలో సోషల్ మీడియా ప్రమోషన్‌కు మద్దతు కల్పించడం, పర్యాటకులు లీనమయ్యే అనుభవాలను రూపొందించడంలో సహకారం పొందడం, వారసత్వ ప్రదేశాలకు ప్రత్యేక ప్రాధాన్యతనివ్వడం, భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మాస్టర్ కార్డ్ హోల్డర్ల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పర్యాటకులకు అమూల్యమైన జ్ఞాపకాలను కల్పించడం, వారితో కలిసి పనిచేయడానికి తాము ఎదురుచూస్తున్నామని చెప్పడమే లక్ష్యంగా వర్క్ షాప్ జరిగిందని ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీ పర్యాటక రంగం వేగంగా వృద్ధి చెందుతుందని, త్వరలోనే దక్షిణాసియాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక విడిది కేంద్రంగా, ప్రధాన గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అంతేగాక ఆంధ్రప్రదేశ్ పర్యాటక ఖ్యాతిని,సాంస్కృతిక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటాలన్న సదుద్దేశంతో మాస్టర్ కార్డు వర్క్ షాప్ జరిగిందని అధికారులు తెలిపారు. విభిన్న పర్యాటక అనుభవాల ద్వారా ఏపీకి వచ్చే పర్యాటకులకు మరుపురాని అనుభవాలు ఇవ్వడమే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాంతాలను నాలుగు సర్క్యూట్ లను విభజించి సర్క్యూట్ లను పర్యాటక శాఖ రూపొందించింది. అందులో భాగంగా అరకు, వైజాగ్ రీజియన్ ద్వారా గిరిజన సంస్కృతిని పరిచయం చేయడం, గిరిజనులతో మమేకం అయ్యేలా, స్థానికంగా తయారయ్యే వస్తువులను పర్యాటకులు స్వయంగా వీక్షించే విధంగా ప్రణాళిక రూపొందించారు. ఈ నేపథ్యంలో తమ భాగస్వామం అవసరమని మాస్టర్ కార్డు హోల్డర్లను అధికారులు కోరారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ లో పాల్గొన్న అందరికీ ఎండీ ఆమ్రపాలి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ లో పాల్గొన్న మాస్టర్ కార్డు హోల్డర్లు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వర్క్ షాపు ద్వారా ఏపీ పర్యాటక శాఖ కల్పించిన అవగాహన, అందించిన అతిథ్యం, తమతో గడిపిన సమయానికి ధన్యవాదాలు తెలిపారు. ఇది గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. తమ మద్దతు, పూర్తి భాగస్వామ్యం అందిస్తామని హామీ ఇచ్చారు. వర్క్ షాప్ లో పర్యాటక శాఖ అధికారులు, మాస్టర్ కార్డు హోల్డర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాశీర్వాదం తోడుగా ప్రగతి పథం

### జోరువానలో 55వ డివిజన్ లో సుపరిపాలన-తొలి అడుగు

### ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే నసీర్

### సువర్ణపాలన అందిస్తున్నామని వెల్లడి



గుంటూరు జూలై 25లక్ష్యం ప్రతినిది గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ప్రతి మాటా నిలబెట్టుకుంటున్నామని, ప్రజాశీర్వాదమే ప్రభుత్వ బలమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలో 55వ డివిజన్ లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. జోరువానలోనూ ఎమ్మెల్యే నసీర్ ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ డివిజన్ లో గతంలో కనీసం సౌకర్యాలు కూడా ఉండేవి కాదని, విద్యుత్, మంచినీటి అవసరాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. ఏడాది కాలంలో మంచినీటి సరఫరా, విద్యుత్, రోడ్ల వంటి సమస్యలకు పరిష్కారం చూపించామని చెప్పారు. తొలుత ప్రజలంతా చిరునవ్వులతో ఎమ్మెల్యే నసీర్ ను ఆశీర్వదిస్తూ సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం వెంట నడిచారు. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఎలాంటి ప్రణాళికలు చేయాలో చెప్పండంటూ ఎమ్మెల్యే నసీర్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే అన్ని వార్డుల్లో ప్రగతి బాటలు పరిచామని తెలిపారు. బంగారు కుటుంబాలను గుర్తించి వారి జీవన ప్రమాణాలు పెంచే విధంగా కృషి చేయనున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో సువర్ణపాలన సాగుతోందని, గుంటూరు తూర్పు నియోజకవర్గం రూపురేఖలు మార్చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు తల్లికి వందనం, పింఛన్ల పెంపు వంటి పథకాలతో ప్రజలకు చేరువయ్యామని వివరించారు. రాబోయే రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించబోతున్నామని వెల్లడించారు. నగరంల గతంలో వర్షం పడితే నరకంగా మారేదని, ఇప్పుడు రోడ్ల నిర్మాణం ద్వారా ప్రజలకు ఊరట కలిగిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజా మాస్టర్, చట్టాపత్తి చిట్టిబాబు, డిప్యూటీ మీద షేక్ సజీలా, కార్పొరేటర్ ముప్పవరపు భారతి, క్లస్టర్ ఇంచార్జ్ గోళ్ల ప్రభాకర్, డివిజన్ అధ్యక్షులు బత్తిని దినేష్, కో క్లస్టర్ ఇంచార్జి కాలే దేవదాస్, వంగర ఏడుకొండలు, రమేష్, లక్ష్మీ, నరేష్, అనిల్, నాయుడు మధు, విజయ్ పాల్, సంతోష్, కిషోర్, వందనం, మహేంద్ర, మహంకాళి నరసింహారావు, గుడిమెట్ల దయారత్నం, ఎర్రగుంట్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కళామతల్లి ముద్దుబిడ్డ.. విలక్షణ నటుడు...

### రాజకీయవేత్త... సామాజిక సేవా ప్రియుడు పద్మశ్రీ కోటా..!

### కోటా శ్రీనివాసరావు సంస్మరణ సభలో ఘన నివాళులర్పించిన బీజేపీ.. కూటమి నేతలు



విజయవాడ, జూలై 25 (లక్ష్యం ప్రతినిధి) : పద్మశ్రీ కోటా శ్రీనివాసరావు కళామతల్లి ముద్దుబిడ్డగా.. విలక్షణ నటుడిగా.. రాజకీయవేత్తగా.. సామాజిక సేవాప్రియుడిగా తెలుగువారి హృదయాలలో స్థానం సంపాధించుకున్నారని బీజేపీ, కూటమి నేతలు ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం విజయవాడలోని ఐలాపురం కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన కోటా శ్రీనివాసరావు సంస్మరణ సభలో పాల్గొన్న నేతలు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. కోటా శ్రీనివాసరావును ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని ప్రముఖులు సూచించారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు సజీవంగా నిలిచి ఉంటారుమాజీ మంత్రి, నటుడు బాబు మోహన్ కొన్ని అనివార్య కారణాల వలన రాలేకపోయిన బీజేపీ నేత, మాజీమంత్రి ,నటుడు బాబు మోహన్ ఫోన్ ద్వారా లైవ్ లో మాట్లాడారు.

కోట శ్రీనివాసరావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. బొబ్బిలి రాజా సినిమాలో కలిసి నటించామని మామగారు సినిమా నుంచి తమ ఇద్దరి జైత్ర యాత్ర కొనసాగిందన్నారు.. మూడు దశాబ్దాల పాటు గురు శిష్యులుగా, అన్నదమ్ములుగా, హిట్ పెయిర్ గా నిలిచామని బాబూమోహన్ గుర్తు చేసుకున్నారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఆయన పాత్రలు సజీవంగా నిలిచి ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కోట శ్రీనివాసరావు సొంత సోదరుడితో సమానమని ఆయన లేని లోటు తీర్చలేనిదని బాబు మోహన్ తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు..

**హిందుత్వం గొప్ప తనాన్ని చాటిన వ్యక్తి కోటా..!**

**రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీ వీ ఎన్ మాధవ్**

హిందుత్వం యొక్క గొప్పతనాన్ని చాటిన వ్యక్తి కోటా శ్రీనివాసరావు అని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీ వీ ఎన్ మాధవ్ కొనియాడారు. సామాజిక సమస్యలపై, సినీరంగలోని సమస్యలపై నిర్మొహమాటంగా తన గళాన్ని వినిపించే వారన్నారు .రాజకీయాలను సినీ జీవితాన్ని సమానంగా బ్యాలెన్స్ చేస్తూ ప్రధాని మోడీ సభల్లో కూడా తన బలమైన వాణిని వినిపించారని తెలిపారు. అన్ని భాషల్లోనూ , యాసల్లోనూ వైవిధ్య భరితమైన పాత్రల్లో అలవోకగా పరకాయ ప్రవేశం చేసి తనకు తానే సాటి అని కోట నిరూపించుకున్నారని తెలిపారు.

**రాజకీయాలకు వన్నె తెచ్చిన వ్యక్తి కోటా**

**మంత్రి సత్య కుమార్**

కోట శ్రీనివాసరావు ను భవిష్యత్ తరాలు ఆదర్శంగా తీసుకోవాలని సూర్య చంద్రులు ఉన్నంతవరకు ఆయన నటన గుర్తుండి పోతుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ అన్నారు. బీజేపీ ప్రభుత్వం 9 నంది అవార్డులతో పాటు పద్మశ్రీ పురస్కారాన్ని ఇచ్చి గౌరవించిందని తెలిపారు. బహుముఖ ప్రజ్ఞాశాలి సమర్థవంతమైన నాయకత్వంతో రాజకీయాలకు వన్నె తెచ్చారని 1999నుండి2004 వరకు విజయవాడ తూర్పు ఎమ్మెల్యేగా సేవలందించారన్నారు. పట్టణ ప్రాంతాల్లోనీ ప్రజల సొంత ఇంటి కలను కోటా శ్రీనివాసరావు సాకారం చేశారన్నారు.

ఆయన ఆలోచనలను అప్పటి వాజ్ పేయి ప్రభుత్వం రూపకల్పన చేసి వాంబే కాలనీలను నిర్మించిందన్నారు .తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడుతూనే తెలుగువారికి అవకాశాలు కల్పించడానికి కృషి చేశారని మంత్రి సత్య కుమార్ తెలిపారు. పరిపూర్ణమైన వ్యక్తిత్వంకలిగిన కోట శ్రీనివాసరావు భారతీయ జనతా పార్టీ తరపున విజయవాడ ఎమ్మెల్యేగా సేవలందించారని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.

ఎన్టీఆర్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో అడ్డూరి శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన ఈ సంస్మరణ సభలో బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్ జీ, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పలపాటి శ్రీనివాసరాజు, బీజేపీ జాతీయ %రాజ% మోర్చా కార్యవర్గ సభ్యురాలు బొడ్డునాగలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను, కీ శే శ్రీ కోట శ్రీనివాసరావు గారి అభిమానులు పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించారు.

# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 08 వినతులు.

### - జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు.



విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి జూలై 25.విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 08 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చాంబర్ లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేదుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 08 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 01, 3వ జోన్ కు 05, 8వ జోన్ కు 02 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

# నిరుపేదలకు అండగా సిఎంఆర్ఎఫ్

పటాన్చెరు జులై 25 (లక్ష్యం ప్రతినిధి) నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం భానూరు గ్రామానికి చెందిన సురేష్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంలో బాధపడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం రెండు లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సురేష్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, పాండు, కాశి రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అర్హులకు ఇళ్ల పట్టాలు, పెన్షన్లు అందిస్తాం

### - భీమిలి ఎమ్మెల్యే గంటా

మధురవాడ లక్ష్యం ప్రతినిధి.మిలి, జులై 25: అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు, పెన్షన్లు ఇతర సంక్షేమ పథకాలను అందిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. జీవీఎంసీ 4 వ వార్డు జేవీ అగ్రహారంలో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇళ్లు లేని పేదలు స్థానికంగా ఎక్కువ ఉన్నామని, ఇళ్ల పట్టాల కోసం ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు తగ్గట్టు ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు.



తొలి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి.. అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు.

**రూ.77 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

4 వ వార్డులో రూ.77.55 లక్షలతో ప్రతిపాదించిన రోడ్లు, డ్రెయిన్లు.. కె.నగరంపాలెం, నరసింహనగర్ లలోని కళ్యాణ మండపాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఎమ్మార్వో రామారావు, పార్టీ నాయకులు పాసి త్రినాధరావు, గరికిన కింగ్, చీపిల్లి శ్రీనివాసరావు, పాసి నరసింగరావు, శీరపు రమణ, రాము, డీఏఎన్ రాజు, గాదు అప్పలనాయుడు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, రాజేంద్రప్రసాద్, అనీల్ ప్రసాద్, సంజీవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# వాడరేవులో యువకుల ప్రాణాలు కాపాడిన  పోలీసులు

### అభినందించిన ఎమ్మెల్యే మద్దులూరి,

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి

చీరాల జులై 25 ( లక్ష్యం న్యూస్) కోలలపూడి గ్రామం నుండి సముద్ర స్నానాలకు విచ్చేసిన వారిలో ముగ్గురు యువకులు అలల తాకిడికి కొట్టుకో పోతున్న క్రమంలో పోలీసులు అప్రమత్తమై గజ ఈతగాల్ల సహాయంతో కాపాడారు. శుక్రవారం మధ్యాహ్నం వాడరేవు సముద్రంలో ముగ్గురు యువకులు  కొట్టుకుపోతుండగా డ్రోన్ సహాయంతో వారిని గుర్తించిన రూరల్ ఎస్.ఐ చంద్రశేఖర్ వెంటనే ఆ ప్రదేశంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందిని, గజ ఈతగాళ్ళను అప్రమత్తం చేసి యువకుల ప్రాణాలను కాపాడడం జరిగింది వివరాలలోకి వెళితే జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, డి ఎస్ పి మోయిన్, రూరల్ సి ఐ శేషగిరి రావు ల సూచనల మేరకు యాత్రికుల భద్రత నిమిత్తము స్థానిక పోలీసులు, గజ ఈతగాళ్ళను వాడరేవు, రామాపురం సముద్రతీరాల వెంబడి, రూరల్ ఎస్ ఐ చంద్ర శేఖర్ నియమించారు. శుక్రవారం మార్టూరు



మండలం కోలలపూడి గ్రామంలో అంకాలమ్మ తల్లి కొలుపుల సందర్భంగా గ్రామానికి చెందిన సుమారు 1000 మంది యాత్రికులు వాడరేవు సముద్ర తీరంలో స్థానాలు ఆచరించడానికి వచ్చినారు. వారిలో ముగ్గురు యువకులు సముద్రంలో ఎక్కువ లోతుకు వెళ్లి మునుగుతుండడంతో ఒక్కసారిగా వచ్చిన అలల తాకిడికి యువకులు సముద్రంలోకి కొట్టుకుపోతుండగా డ్రోన్ సహాయంతో యువకులను గుర్తించిన చీరాల రూరల్ ఎస్సై చంద్రశేఖర్ వెంటనే విధులలో ఉన్న పోలీస్ సిబ్బందిని, గజ ఈతగాళ్లను అప్రమత్తం చెయ్యడంతో వారు వేగంగా స్పందించి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సముద్రంలోకి ఈదుకుంటూ వెళ్లి కొట్టుకుపోతున్న ముగ్గురు యువకులను కాపాడి ఒడ్డుకు తీసుకొని వచ్చినారు. ఈపురుపాలెం ఎస్సై యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారితో పాటు వచ్చిన గ్రామస్తులకు క్షేమంగా అప్పగించారు. పోలీసులు శరవేగంగా స్పందించి ముగ్గురు యువకుల ప్రాణాలను కాపాడిన తీరు పట్ల యాత్రికులు హర్షం వ్యక్తం చేసినారు. యాత్రికుల రక్షణ కోసం గజ యతగాలను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, రూరల్ ఎస్.ఐ చంద్రశేఖర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రాణాలు సైతం లెక్క చెయ్యకుండా శరవేగంగా స్పందించి సముద్రంలోకి దూకి ఆపదలో ఉన్న ముగ్గురు యువకుల ప్రాణాలను రక్షించిన పోలీస్ సిబ్బందిని, గజఈతగాళ్లను, సముద్ర తీరంలో డ్రోన్ లతో పటిష్ట నిఘా ఉంచిన రూరల్ ఎస్.ఐ ని జిల్లా ఎస్పీ అభినందించారు.

# గీతంలో ఘనంగా ఛీవర్స్ డే, ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ పత్రాలు అందుకున్న విద్యార్థులు

### దేశంలోని ప్రముఖ డీమ్డ్ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా పేరొందిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రికార్డు స్థాయిలో 1507 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు.

మధురవాడ లక్ష్యం ప్రతినిధి జూలై 25.విశాఖపట్నం: గీతం యూనివర్సిటీ లో విద్యార్థులు ప్రముఖ విదేశీ విశ్వవిద్యాలయాలలో సహితం ఉన్నత విద్యాభ్యాసానికి ప్రవేశాలు సాధించడంతో ఎఛీవర్స్ డే ఘనంగా నిర్వహించారు. దాదాపు 300కి పైగా ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు గీతం ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్, ఫార్మశీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూల ద్వారా విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఈ ఘనతను సాధించారు. ఇంజనీరింగ్‌లో అత్యధిక వార్షిక వేతనం రూ. 34 లక్షలు కాగా ఎంబిఎ లో రూ. 11 లక్షల వార్షిక వేతనాన్ని, సైన్స్‌లో రూ.7.3 లక్షల వార్షిక వేతనాన్ని, ఫార్మశీ లో రూ.4.లక్షల వార్షిక వేతనాన్ని, హ్యూమానిటీస్‌లో రూ. 3.6 లక్షల వార్షిక వేతనాన్ని గీతం విద్యార్థులు అందుకున్నారు. ప్రముఖ ఐటి సంస్థ ఎటి అండ్ ఎన్‌టి మానవ వనరుల విభాగం డైరక్టర్ ప్రగతికుమార్ అచంటా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గీతం సాధిస్తున్న విజయాలను ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని, నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్న ఉన్నత విద్యాలయం గా గీతం ప్రగతి స్పూర్తి దాయకమన్నారు. కృత్రిమ మేధ వంటివి యువతకు కొత్త సవాళ్ళను అవకాశాలను సృష్టిస్తున్నాయని వాటిని అవకాశాలుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. యువతరం నైపుణ్యాలతో పాటు మానసిక ఆరోగ్యాన్ని, సమస్యలు ఎదుర్కొనే ధైర్యాన్ని కలిగి ఉండాలని సూచించారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా విద్యార్థులను అభినందంచారు. గీతం ప్రో




వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులను ఉద్యోగస్తులుగా ఏటా అందిస్తున్న ఘనత గీతం విశ్వవిద్యాలయందేనని ఆయన పేర్కొన్నారు. గీతం విద్యార్థులకు ఆన్‌లైన్ కోర్సులను అధనంగా అభ్యసించే వీలు కల్పించామని తద్వారా ఉద్యోగ అవకాశాలు మరింతగా మెరుగుపడ్డాయన్నారు. వివిధ పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా కోర్సులను రూపొందిస్తున్నామని తెలిపారు. గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతున్నామని, విద్యార్థులను దేశం గర్వించే మానవ వనరులుగా తీర్చిదిద్దటం తమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. గీతం విద్యార్థులలో స్టార్టప్‌ల ఏర్పాటు దిశగా ప్రోత్సహించడానికి వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) ఏర్పాటు చేశామని వెల్లడిరచారు. కార్యక్రమంలో గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అధిపతి కె.వి.ఉమాదేవి మాట్లాడుతూ గీతం విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజనీర్, అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, ప్రోడక్ట్ డెవలప్‌మెంట్ ఇంజనీర్, సైంటిస్ట్ వంటి ఉద్యోగాలతో పాటు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్, టాక్స్ అసోసియేట్, మేనేజ్‌మెంట్ ట్రైనీ వంటి ఉద్యోగాలు లభించాయని సైన్స్ మరియు ఫార్మశీ విద్యార్థులు ప్రముఖ సంస్థలలో రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్ విభాగాలకు ఎంపిక అయ్యారని తెలిపారు. విశాఖ కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరక్టర్ వంశీకిరణ్ సోమయాజుల, గీతం వివిధ విభాగాల డీన్‌లు, విభాగ అధిపతులు, తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు గీతం ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ విభాగం కృషికి ధన్యవాదాలు తెలిపారు.

## పేదరిక నిర్మూలనే పీ4 లక్ష్యం

## చైర్మన్ మదర్ సాహెబ్






మాచర్ల : జూలై 25 (లక్ష్యం న్యూస్) మాచర్ల పట్టణంలోని  26,27, 28,29, వార్డులలో నిర్వహించిన పి 4 సమీక్ష సమావేశంలో కమిషనర్ వేణుబాబు  చైర్మన్ షేక్ మదర్ సాహెబ్ మాట్లాడుతూ.నిరుపేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చడమే పీ4 ముఖ్య ఉద్దేశం అన్నారు అలాగే 29 వ వార్డ్ కౌన్సిలర్ సుభాని మాట్లాడుతూ  నిరు ద్యోగులకు పీ4 పథకం ద్వారా ఉపాధి కల్పించడం, స్వయం ఉపాధి ద్వారా చిన్న వ్యాపారాలు, కుటీర పరిశ్రమలు ఏర్పా టుకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు పేదవారిని దత్తత తీసుకొని కనీస అవసరాలను తీరుస్తారన్నారు. ఇళ్ల నిర్మాణం, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పోరేషన్ ల ద్వారా ఆర్థిక చేయూత అందుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జానీ భాష మైన  మస్తాన్ ముజఫర్ రసుల పెద్ద బద్రు కౌన్సిలర్ శ్రీనివాసరావు కోటిరెడ్డి మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నా

## రాష్ట్రంలో సున్న పేదరికమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది

### పారిశ్రామిక వేతలు మార్గదర్శకులుగా ముందుకు రావాలి

### ఎంటిఎంసి అడిషనల్ కమిషనర్ శకుంతల



మంగళగిరి జూలై 25(లక్ష్యం న్యూస్)పేదరిక నిర్మూలనే లక్ష్యంగా (పీ-4):బంగారు కుటుంబం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ గంటమనేని శకుంతల అన్నారు. శుక్రవారం తాడేపల్లి లంబాడి పేటలో బంగారు కుటుంబం( పి 4) కార్యక్రమంలో భాగంగా  అడిషనల్ కమిషనర్ శకుంతల,టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు,పి 4లో నమోదైన వాసుపల్లి ప్రభాకర్ కి రోటరీ క్లబ్,స్థానిక నాయకుల సహకారంతో వీల్ చైర్, వారి కుటుంబానికి నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగాఅడిషనల్ కమిషనర్ శకుంతల మాట్లాడుతూ బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని  వారిని పేదరికం నుంచి బయటకు తీసుకురావడానికి పారిశ్రామికవేతలు మార్గదర్శకులుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పి 4 కార్యక్రమాన్ని  ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు. రాష్ట్రంలో సున్న పేదరికమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపొందించారనివివరించారు.ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు. వాసుపల్లి ప్రభాకర్ కి వైద్య పరంగా తాడేపల్లి యూపీహెచ్సీలో వారిని చూపించి అవసరమైనమందులు ఇవ్వడం జరుగుతుందని ఇక్కడ లేని మెడిసిన్స్ గుంటూరు జి జి  హెచ్ నుంచి మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పేషంటు వెళ్ళనవసరం లేకుండా అతని తరపున ఒక వ్యక్తి వెళితే సరిపోతుందని ఆ విధంగా  ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని అన్నారు. విద్య పరంగా  ఎన్నారైలు పారిశ్రామికవేత్తలు  ముందుకు రావాలని అన్నారు.

## గడ్డపోతారం మున్సిపాలిటీలో వన మహోత్సవ కార్యక్రమం



జిన్నారం జులై 25 ( లక్ష్యం ప్రతినిధి)జిన్నారం మండలం గడ్డపోతారం పురపాలక సంఘం పరిధిలో గల ఆవాస ప్రాంతం వావిలాల నుండి చౌదరిగూడ రోడ్డు కు  మరియు గడ్డపోతారం  పారిశ్రామిక వాడ  కు వెళ్ళు దారిలో  100 రోజుల ప్రణాళిక వన మహోత్సవం లో భాగంగా  మొక్కలు నాటు కార్యక్రమాన్ని  మున్సిపల్ కమిషనర్ ఈ. వెంకటరామయ్య  మరియు ఎన్.నరసింహారాజు  ఎం ఈ  ఆధ్వర్యంలో 300 మొక్కలతో  చెట్టు రక్షకులు మరియు సపోర్టింగ్ కర్ర ల తో ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అదేవిధంగా వెంచర్ల లో గల ఖాళీ స్థలాలు, విద్యాసంస్థలు, ఇంటింటికి మొక్కల పంపిణీ, పట్టణ ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలలో కూడా మొక్కలు నాటు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలియజేసినారు.అదేవిధంగా  కాలానుగుణమైన వ్యాధులు ప్రబలుతున్నందున పట్టణంలోని వార్డులలో తిరిగి ఇంటియజమానులకు నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు వ్యాప్తి చెందకుండా రోగాల బారిన పడకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి అనుపమ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి




కుత్బుల్లాపూర్ జూలై 25 (లక్ష్యం ప్రతినిధి) (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ మా మెయిన్ రోడ్ లో పాదచారులకు ఇబ్బంది పడుతున్నామని గత నేల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని  సంప్రదించి విన్నపించగా సదరు అధికారులతో మాట్లాడి మునిసిపల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు మంజూరు చేయించి . ఈరోజు  సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి  . అనంతరం బస్తి వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పద్మ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్ రావు శామీర్ పెట్, జి . మల్లేష్, జి . శ్రీను, హరివర్ధన్ రావు, రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కొలన్ మనోజ్ రెడ్డి, కె .రాకేష్, అంజయ్య గౌడ్, ప్రభాకర్, నవీన్, వంశీ కృష్ణ, ఎండి తారే, రాజేష్ పాల్గొన్నారు.

## ఉన్నా లేనట్లే నిఘా నేత్రాలు

### పనిచేయక పాట్లు  పడుతున్న గ్రామ ప్రజలు



జిన్నారం జులై 25 ( లక్ష్యం ప్రతినిధి )జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో నిఘా నేత్రాలు పని చేయక చాలా రోజులు గడుస్తున్న పట్టనటు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు గతంలో గ్రామపంచాయతీ స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో  ఎప్పటికప్పుడు నిఘా నేత్రాలను గ్రామంలో పనిచేస్తున్నాయా లేదా అని సిబ్బందితో మాట్లాడి ఎక్కడైనా అందుబాటులో ఉంచడం జరిగింది. ఇప్పుడు నిఘానేత్రాలు పేరుకు ఉన్నాయని కానీ ఎక్కడ పని చేయడం లేదు దీనిపై గ్రామస్తులు బాగు చేయాలని ఏదైనా సమస్య వచ్చినప్పుడు చాలా ఇబ్బందికరంగా ఉందని గ్రామస్తులు అంటున్నారు దీనిపై పలుమార్లు గ్రామస్తులు మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్న ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని వాళ్లు అంటున్నారు ఇప్పటికైనా గ్రామం పట్ల శ్రద్ధ వహిస్తూ నిఘా నేత్రాలను తీసుకురావాలని మున్సిపల్ అధికారులకు విన్నవించుకుంటున్నామని అంటున్నారు

## శ్రీశ్రీశ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకున్న వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్: ఎం.వి. ప్రణవ్ గోపాల్



సింహాచలం, లక్ష్యం ప్రతినిధి జూలై 25,వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్  ఎం వి ప్రణవ్ గోపాల్ శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని  దర్శించుకున్నారు ఈ సందర్భంగా దేవస్థాన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, సహాయ కార్యనిర్వహణాధికారి  కె. తిరుమలేశ్వరరావు ఆలయ మర్యాదలతో వి ఎం ఆర్ డి ఎ చైర్మన్  ప్రణవ్ గోపాల్  ఘన స్వాగతం పలికారు.చైర్మన్  ఎం వి ప్రణవ్ గోపాల్  ముందుగా ఆలయంలోని ప్రసిద్ధ కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం, వేద పండితులు నాదస్వర మేళం, వేద మంత్రోచ్ఛారణ మధ్య స్వామివారి ఆశీర్వచనము అందించారు.చివరగా, శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ ని శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

ప్రజా చైతన్యమే..
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శనివారం 26 జూలై 2025

# మద్యం కుంభకోణంలో వేల కోట్లు కొల్లగొట్టారు

**-దోచుకో..దాచుకో.. పంచుకో**

**అన్నదే జగన్ సిద్ధాంతం**

**-చేసిన పాపాలే పిన్నెల్లిని వెంటాడుతున్నాయి..!**

**-రోడ్లు,భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**



వెల్దుర్తి: జూలై 25 శుక్రవారం ( లక్ష్యం న్యూస్ )మద్యం కుంభకోణంలో జగన్ రెడ్డి అండ్ కో వేల కోట్లు కొల్లగొట్టారని ఏపీ రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మాచర్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఏ పాపం తెలియని చంద్రబాబు నాయుడుని అక్రమ కేసుల్లో జైల్లో ఉంచినప్పుడు లేవని నోర్లు.., మద్యం కుంభకోణంలో అడ్డంగా దొరికిన మిథున్ రెడ్డి జైలుకు పోతే.., ఎందుకింత రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి బీసీ ప్రశ్నించారు. దౌర్జన్యకాండకు తెగబడిన జగన్ పార్టీని ప్రజాస్వామ్యం చీకొట్టి 11 అసెంబ్లీ స్థానాలకు దించిన సిగ్గురాలేదని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు జరుగుతుంటే.., వైసీపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే నెలలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ సౌకర్యం, రైతులకు అన్నదాత సుఖీభవ నగదు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. అవినీతి పత్రికను అడ్డం పెట్టుకుని కూటమి ప్రభుత్వంపై కుట్రలు పన్నుతున్నారని.., ఎన్ని నీతి రాతలు రాసినా.., ప్రజలు నమ్మరని ఆయన స్పష్టం చేశారు. లక్షల కోట్ల పెట్టుబడులకు ఏపి వైపు పారిశ్రామివేత్తలు మొగ్గు చూపుతుంటే జగన్ కళ్లల్లో నిప్పులు పోసుకుంటూ కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

చేసిన పాపాలే పిన్నెల్లిని వెంటాడుతున్నాయి,

రెండు దశాబ్ధాలుగా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాచర్ల నియోజకవర్గంలో సాగించిన అరాచక పాలనలో ఎన్నో పాపాలను మూట కట్టుకున్నాడని అవి.. నేడు శాపాలుగా వెంటాడుతున్నాయని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి విమర్శించారు. అధికారం చేతులో ఉంది కదా అని రౌడీ రాజకీయం చేస్తే.., ఎవరైనా చట్టానికి తలవంచాల్సిందేనని పేర్కొన్నారు. దౌర్జన్యాలు,దోపిడిలకు పాల్పడిన పిన్నెల్లి సోదర్లు ఇప్పుడు ఎక్కడ తలదాచుకున్నారో తెలిని పరిస్థితి అని ఎద్దేవా చేశారు.

రాష్ట్ర అభివృద్ధికి విఘాతకుడు జగన్ రెడ్డి..!

రాష్ట్ర అభివృద్ధికి విఘాతకుడు జగన్ రెడ్డి అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరుకే యువజన శ్రామిక రైతు పార్టీ అని ఆ పేరులో ఉన్న మూడు వర్గాల వారిని జగన్ ఘోరంగా మోసం చేశాడని ఆయన విమర్శించారు. అరాచక శక్తులను పరామర్శించేందుకు మాత్రమే బయటకు వచ్చే జగన్ కు జైలు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు ఎంతో దార్శనికతతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక దిగ్గజాలు ముందుకు వస్తుంటే.., ఏపీ బ్రాండ్ దెబ్బతీసేలా కుట్రలు పన్నడం దుర్మార్గమని జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్యకర్తలకు వెన్నుదండుగా టీడీపీ %-% కొమ్మాలపాటి

కార్యకర్తలకు వెన్నుదండుగా నిలుస్తున్న ఏకైకా పార్టీ తెలుగుదేశం పార్టీ అని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ బాబు అన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీకి కట్టబడి ఉంటారు కాబట్టే పింఛన్లను ఒకేసారి రూ.1000 లకు పెంచి మాట నిలబెట్టుకున్నారని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి నీచ రాజకీయాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కుట్రలతో ఎన్ని ఉద్యమాలు చేసినా.., ఆ పార్టీ అధికారంలోకి రాదని విమర్శించారు. సమావేశంలో నియోజకవర్గ స్థాయి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి అపూర్వ స్పందన

**చంద్రన్న పాలనలో ప్రతి ఇంట్లో ఆనందాల వెలుగులు..**

**ఏడాది పాలనపై అడుగడుగునా ప్రజల ఆనందోత్సాహం**







బాపట్ల జూలై 25 (లక్ష్యం న్యూస్)కూటమి ప్రభుత్వ పాలన పై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కొత్త నందా పాలెం గ్రామంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారు, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పాల్గొన్నారు. ముందుగా ఐదరపేట నుండి కొత్త నందాయపాలెం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కొత్త నందాయపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి అపూర్వ స్పందన లభించింది అక్క చెల్లెమ్మలు, ప్రజలు ఎదురొచ్చి పూలమాలు వేసి హారతులు పట్టి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి ఇంట్లో సాదరంగా ఆహ్వానించి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి పాలనలో ప్రభుత్వం పై తమకున్న నమ్మకాన్ని చాటి చెప్పారు. గ్రామస్థుల ఆనందోత్సాహాల మధ్య ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అందించిన సంక్షేమం వివరాలు తెలియజేసి కరపత్రాలను పంపిణి చేశారు.. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి ప్రణాళికలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు,బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,రూరల్ పార్టీ అధ్యక్షుడు ముక్కావల సాంబశివరావు, పిట్టలవానిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు అఫ్జల్, కొత్త నందాయపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు రావి రామి రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాద భరితంగా విద్యుత్ తీగలు!

**సమస్యను పరిష్కరించాలని కోరుతున్న పుట్ట తోట ప్రాంత వాసులు**





మంగళగిరి జూలై 25(లక్ష్యం న్యూస్)మంగళగిరి నవులూరు పుట్ట తోట రోడ్డు లో విద్యుత్ స్తంభాల నుండి కరెంటు తీగలు నేలపై పడి ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. వివిధ పనుల నిమిత్తం లారీ, ట్రాక్టర్ వంటి వాహనాలు వస్తే వైర్లు తెగిపడుతున్నాయని పేర్కొంటున్నారు. చేతికి అందేలా ప్రమాద భరితంగా తీగలు ఉండటంతో ఆందోళనగా ఉందని వాపోతున్నారు. తెగిపోయిన వైర్ ను పోల్ కు కలిపేందుకు లైన్మెన్ రూ.1,500 అడుగుతున్నారని, అందరూ కూలి పనులు చేసుకుని జీవించే క్రమంలో ఎక్కడి నుంచి తెచ్చి ఇవ్వాలని వారు అంటున్నారు.విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి తీగలు పైకి ఉండేలా ఏర్పాటు చేయించడంతోపాటు ఎత్తైన స్తంభాలను నెలకొల్పాలని కోరుతున్నారు.

## నవులూరులో వర్షం వస్తే చిత్తడే



మంగళగిరి జూలై 25 (లక్ష్యం న్యూస్)–తాత్కాలిక మరమ్మత్తులు చేయించాలని వినతిమంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని నవులూరు లంబాడి పేట నుండి ఎన్టీఆర్ కాలనీకి వచ్చే ప్రధాన మార్గంలో వర్షం వస్తే ఇబ్బంది తప్పడం లేదని స్థానికులు తెలిపారు. బురద కారణంగా ద్విచక్ర వాహనదారులు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. గతంలో రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మాత్యులు నారా లోకేష్ చొరవతో నవులూరులోని పలు ప్రాంతాల్లో గ్రావెల్ తోలి సమస్యకు పరిష్కారం చూపారని, అదే విధంగా అధికారులు స్పందించి తమ ప్రాంతంలో కంకర లేదా గ్రావెల్ తోలి సమస్యకు తాత్కాలిక పరిష్కరం చూపాలని కోరుతున్నారు. అలానే ఈ ప్రాంతాల్లో పక్కా రోడ్లు నిర్మించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

# రైతన్న సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**భూ సమస్యల పరిష్కారానికే రీ సర్వే**

**పొన్నూరు ఎమ్మెర్వో జియావుల్ హక్**



పొన్నూరుజులై 25 (లక్ష్యం న్యూస్)గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం తాసిల్దార్ కార్యాలయంలో రీ సర్వే కార్యక్రమం.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతన్న సంక్షేమమే ధ్యేయంగా పయనిస్తుందని, అన్నదాతలకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారానికి కంకణం కట్టుకుందని పొన్నూరు ఎమ్మెర్వో జియావుల్ హక్ అన్నారు. అందులో భాగంగానే పొన్నూరు మండల పరిధిలోని వల్లభరావుపాలెం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టి జనవరి 20వ తేదీన ఈ సర్వే ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. సుమారు ఐదు నెలలపాటు వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, మండల సర్వేయర్ల పర్యవేక్షణలో రైతులకు సంబంధించిన అన్ని భూములలో తిరిగి రీసర్వేని చేపట్టటం జరిగిందన్నారు. వల్లభరావుపాలెం గ్రామ పరిధిలో 4240 ఎకరాలలో రీ సర్వే ప్రారంభించగా మొత్తం 4410 ఖాతాలు ఉన్నట్లుగా గుర్తించటం జరిగిందని వివరించారు. ప్రస్తుతం తహసీల్దార్ కార్యాలయంలో రీ సర్వేకు సంబంధించిన డీఎల్ఆర్ ( డ్రాప్ ల్యాండ్ రిజిస్టర్ ) తయారు చేసే పనులలో అధికారులు నిమగ్నమయ్యారని తహసీల్దార్ శుక్రవారం విలేఖరులతో చెప్పారు. డిఎల్ఆర్ పూర్తయిన పిమ్మట ఒకసారి మళ్లీ రీ చెక్ చేసుకుని తుది నిర్ణయం తీసుకోవటం జరుగుతుందన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆరు టీములు పనిచేస్తున్నాయని, ఒక్కో టీంలో ఒక వీఆర్వో, ఇరువురు గ్రామ సర్వేయర్లు, మొత్తం 18 మంది కంప్యూటర్ ఆపరేటర్లతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. డి ఎల్ ఆర్, ఆర్ ఎస్ ఆర్ తో సమానమని అనంతరం ఎల్ పి ఎం ( ల్యాండ్ పార్సిల్ మ్యాప్ ) తయారు చేసేందుకు అధికారులు సిద్ధపడాలని ఎమ్మార్వో ఆదేశించారు. డిఎల్ఆర్ పనులు నాలుగైదు రోజుల్లో పూర్తవుతాయని, రీ సర్వే ప్రక్రియ పూర్తయితే రైతులకు సంబంధించిన అనేక భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ జియావుల్ హక్ హర్షం వ్యక్తం చేశారు.

## సిపిఐ జిల్లా మహాసభలను

## విజయవంతం చేయండి




మాచర్ల : జూలై 25 శుక్రవారం ( లక్ష్యం న్యూస్ )ఆగస్టు 7,8 తేదీలలో నరసరావుపేటలో జరగనున్న పల్నాడు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి కోరారు. స్థానిక కొమెరా వీరాస్వామి భవన్ లో

శుక్రవారం మహాసభల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి పాటుపడాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసేలా ఉన్నాయన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడే ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. సిపిఐ ఆధ్వర్యాన సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఎన్నో కార్మిక చట్టాలు సాధించుకోవడం జరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వ్యక్తులకు తొత్తుగా మారిందన్నారు. కొత్త పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వాలు, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను ఎరగావేసి లక్షల కోట్ల రూపాయలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకుంటున్నాయన్నారు. సుభిక్ష పాలన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తోనే సాధ్యమన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సహ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్న మహాసభలకు కార్మికులు, అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రెంటచింతల, మాచర్ల మండల కార్యదర్శులు కేతావత్ రంగనాయకులు, మిద్దెపోగు బాబురావు, బ్రహ్మచారి, బత్తిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుండిమెడలో చర్చి పునః

## నిర్మాణానికి కొమ్మారెడ్డి ఆర్థిక సహాయం

మంగళగిరి జూలై 25(లక్ష్యం న్యూస్)మంగళగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర విధ్యా, ఐటీ శాఖల మంత్రి లోకేష్ స్ఫూర్తితో గుండిమెడ గ్రామంలోని పునీత అంతోని వారి దేవాలయమునకు ఆర్థిక సాయం అందించిన తాడేపల్లి మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు కొమ్మారెడ్డి కిరణ్(నాని)గుండిమెడ గ్రామంలోని (పునీత అంతోని వారి దేవాలయం) %=జవీ% చర్చి పునః నిర్మాణం కోసం 2,50,000/ రూపాయల చెక్కును రెవ. ఫాదర్ నల్లపాటి బాబుకు అందజేసిన కొమ్మారెడ్డి కిరణ్ అనంతరం కొమ్మారెడ్డి కిరణ్ సత్కరించిన సంఘపెద్దలు. ఈ కార్యక్రమంలో గుండిమెడ రమేష్ బాబు, చిగురుపాటి సుబ్బారావు, నామతోటి రాంబాబు, అంకినీడు, వెంకటేశ్వరరావు, గుండిమెడ పాములు, గుండిమెడ కిషోర్ రాజు, సుద్ధపల్లి అచ్చియ్య,బుల్ల సంతోష్, గుండిమెడ దిలీప్,జిన్ని, కావూరు బాలయ్య, కోపల్లె కుమార్, గుండిమెడ రఘు, గుండిమెడ విజయ్ కుమార్, గుండిమెడ రాంబాబు, కొక్కిలిగడ్డ ఏసు పాదం, సిద్ధల మరియదాసు, దావులూరి యోహాను, మేకల ఫ్రాన్సిస్, మేకల మహేశ్వరరావు, గుండిమెడ మార్తయ్య, గుండిమెడ రవి, దాసరి నరేష్, సంఘస్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం మంట కలిసింది....

**-చెత్త కుప్పలో ఆడ శిశువు**

**-నిడమర్రు టిడ్కో గృహ సముదాయంలో**

**దారుణం**





మంగళగిరి జూలై 25(లక్ష్యం న్యూస్)మంగళగిరి:మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు.. మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు.. అని అందెశ్రీ కవిత నేటి సమాజంలో జరగుతున్న నగ్న సత్యాలను కళ్లకు కట్టినట్టుగా చెప్పారు. మనుషుల్లో మానవత్వం నానాటికి నశించిపోతోంది. కనికరం అనే భావనే లేకుండా పోతోంది.

తాజాగా తల్లి ఒడిలో సేద తీరాల్సిన ఆ పసిగుడ్డు చెత్త కుప్పలో కనిపించింది. పుట్టి రెండు గంటలైనా కాకముందే చెత్తకుప్పలో వదిలేశారు. ఈ ఘటన గుంటూరు జిల్లా మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి నిడమర్రు టిడ్కో గృహ సముదాయంలో గురువారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళితే.. నిడమర్రు టిట్కో గృహ సముదాయంలో ఓ చెత్తకుప్ప ఉంది. ఆ చెత్త కుప్పల్లోంచి చిన్నారి ఏడుపులు వినిపిస్తుండటంతో స్థానికులు గమనించారు. శిశువుని గుర్తించి వెంటనే మంగళగిరి రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు హుటాహుటీన ఘటనా ప్రాంతానికి చేరుకొని చెత్తకుప్పలోని ఆడ శిశువును గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శిశువు ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కాగా శిశువును చెత్తకుప్పలో ఎవరు వదిలి వెళ్లారు? ఎందుకు వదిలిపెట్టారు? అనే కోణంలో మంగళగిరి రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పేదరిక నిర్మూలనే పీ4 లక్ష్యం చైర్మన్ మదర్ సాహెబ్

మాచర్ల : జూలై 25 (లక్ష్యం న్యూస్) మాచర్ల పట్టణంలోని 26,27, 28,29, వార్డులలో నిర్వహించిన పి 4 సమీక్ష సమావేశంలో కమిషనర్ వేణుబాబు చైర్మన్ షేక్ మదర్ సాహెబ్ మాట్లాడుతూ.నిరుపేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చడమే పీ4 ముఖ్య ఉద్దేశం అన్నారు అలాగే 29 వ వార్డ్ కౌన్సిలర్ సుభాని మాట్లాడుతూ నిరు ద్యోగులకు పీ4 పథకం ద్వారా ఉపాధి కల్పించడం, స్వయం ఉపాధి ద్వారా చిన్న వ్యాపారాలు, కుటీర పరిశ్రమలు ఏర్పా టుకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు పేదవారిని దత్తత తీసుకొని కనీస అవసరాలను తీరుస్తారన్నారు. ఇళ్ల నిర్మాణం, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పోరేషన్ ల ద్వారా ఆర్థిక చేయూత అందుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జానీ భాష మైన మస్తాన్ ముజఫర్ రసుల పెద్ద బద్రు కౌన్సిలర్ శ్రీనివాసరావు కోటిరెడ్డి మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరును సుందర నగరంగా తీర్చిదిద్దుదాం....!

**సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన సదస్సులు**

**మిషన్ గ్రీన్ గుంటూరు...రోడ్ల విస్తరణ.. ఆక్రమణల తొలగింపునకు సహకరించండి**

**మీడియా సమావేశంలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర**



**గుంటూరు, జూలై 25 (లక్ష్యం ప్రతినిధి) :** గుంటూరు నగరాన్ని రానున్న స్వల్ప కాలంలోనే అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సుందర, స్వచ్ఛ నగరంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల సంయుక్త భాగస్వామ్యంతో తీర్చిదిద్దుతామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు, అధికారులతో కలిసి నగరంలో చేపడుతున్న, చేపట్టనున్న అభివృద్ధి పనులు, ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గం ఎన్నికలు, మిషన్ గ్రీన్ గుంటూరు, రోడ్ల విస్తరణ, ఆక్రమణల తొలగింపు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయ నిషేదం, వ్యర్ధాల విభజన తదితర అంశాలపై విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తను మేయర్ గా ఎన్నికై శుక్రవారానికి 97 రోజులు అయిందని, ఈ కాలంలోనే నగర కమిషనర్ నేతృత్వంలో ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో వార్డ్ ల వారీగా రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, పార్క్ ల అభివృద్ధికి కృషి చేశామన్నారు. సుమారు 2 వేల మందికి పైగా సభ్యులు ఉన్న ఎన్టీఆర్ మునిసిపల్ స్టేడియం పాలకవర్గం లేకుండా దశాబ్ద కాలం గడిచిందని, త్వరలో పాలకవర్గం ఎన్నికకు ఎన్నికల నోటిఫికేషన్ కూడా జారీ చేస్తామన్నారు. ఎన్నికల్లో భాగంగా ఈనెల 29న ఎలక్షన్ నోటీసుని ప్రకటిస్తామన్నారు. ఆగస్ట్ 18న ఎన్నిక జరుగుతుందని, ఓటర్ల అందరూ ఓటింగ్ లో పాల్గొని సమర్ధవంతమైన పాలకవర్గాన్ని ఎన్నుకోవాలన్నారు. నల్లపాడులోని ఇరిగేషన్ స్థలం జిఎంసికి కేటాయించాలని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ కోరగా, ప్రభుత్వం ఆమోదించిందన్నారు. సదరు స్థలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో వాకింగ్ ట్రాక్, పార్క్, పిల్లల ఆటల కేంద్రం, ఫుడ్ కోర్ట్ లను ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే నగరంలో శివారు ప్రాంతాలకు కూడా త్రాగునీటి సరఫరా జరుగుతుందని, ఇటీవల ఆ విభాగ కార్మికులకు ప్రభుత్వం జీతాలు పెంచిందని, అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. శంకర్ విలాస్ ఆర్ఓబి పనులను వేగంగా చేపట్టాలన్నకేంద్ర మంత్రి సూచనల మేరకు పనుల వలన నగరంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ రోడ్ల అభివృద్ధి, ఆక్రమణల తొలగింపు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే నల్లచెరువు రోడ్లో ఆక్రమణల తొలగింపు జరుగుతుందని, త్వరలో లక్ష్మీపురం రోడ్, జిటి రోడ్ కూడా చేపడతామని పేర్కొన్నారు. నగరంలో ఉన్న ప్రతి ప్రకటనల హోర్డింగ్ ఫీజులు చెల్లించాలని, అనధికార హోర్డింగ్ లను తొలగిస్తామన్నారు. సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజల సహకారం, ప్రజా ప్రతినిధుల సూచనలు, కార్మికులు, అధికారుల కృషితో గుంటూరు నగరం జాతీయ స్థాయిలో సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీస్ సరసన నిలిచిందన్నారు. రానున్న కాలంలో ఆ స్థాయిని నిలబెట్టుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ఈ సీజన్ లో దశల వారీగా 5 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మిషన్ గ్రీన్ గుంటూరుని ప్రతిబింబించేలా ప్రజలు, విద్యార్ధులు, స్టేక్ హోల్డర్స్ లోగో తయారు చేసి, ఆగస్ట్ 15నాటికి సాఫ్ట్ కాపి అందిస్తే, వాటిలో ఉత్తమ డిజైన్ కు నగదు ప్రోత్సాహక బహుమతి అందిస్తామన్నారు. ఆగస్ట్ 1 నుండి ప్రతి ఇళ్లు, కమర్షియల్ సంస్థలు తప్పనిసరిగా వ్యర్ధాలను తడిపొడిగా వేరు చేసి మాత్రమే ఇవ్వాలని, లేకుంటే ప్రజారోగ్య కార్మికులు తీసుకోరని తెలిపారు. వారం రోజులపాటు వ్యర్ధాల విభజనపై ప్రజలకు కార్మికులు, కార్యదర్శుల ద్వారా అవగాహన కల్గిస్తామన్నారు. అలాగే ఆగస్ట్ 1వతేదీ నుండే నగర పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయం నిషేదం అమలు చేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నాటికి నగరం ప్లాస్టిక్ ఫ్రీ నగరంగా నిలిచేలా కృషి చేస్తామన్నారు. ప్లాస్టిక్ నిషేదం అమలు, ఉల్లంఘన చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాడానికి నగరపాలక సంస్థ పరిధిలో 25 మందితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న మొదటి పది శాతం మంది (మార్గదర్శులు) అట్టడుగున ఉన్న 20 శాతం (బంగారు) కుటుంబాలను దత్తత తీసుకొని సహకారం అందించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, దాతలు, ప్రజలు బాగస్వామ్యం (పీ4) కార్యక్రమాన్ని ప్రారంభించారని మార్గదర్శులు రిజిస్టేషన్ చేసుకోవాలని కోరారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ మాసం ప్రారంభం..

**చిలకలూరిపేట జూలై 25( లక్ష్యం న్యూస్):** ఈ మాసంలో ప్రతి ఇల్లు ఆలయాన్ని తలపిస్తుంది. నెల రోజుల పాటు ఉదయం , సాయంత్రం భగవన్నామస్మరణతో మారు మోగుతాయి. శ్రావణంలో చేపట్టే ఎలాంటి కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుందంటున్నారు పండితులు. అంత గొప్ప పవిత్రమాసం ప్రారంభమైంది. అంతేకాకుండా ఈ నెలలో ఎన్నో మంచి రోజులు , విశిష్ట పండుగలు రానున్నాయి. సనాతన ధర్మంలో (హిందూ) చంద్రమానం ప్రకారం మనకున్న పన్నెండు మాసాల్లో ఐదవది ఎంతో పవిత్రత కలిగినటువంటింది శ్రావణమాసం. ఈ నెలలో పౌర్ణమినాడు చంద్రుడు శ్రావణ నక్షత్రంలో సంచరించడం వలన ఈ మాసానికి శ్రావణమాసం అని పేరు వచ్చింది.

వర్ష రుతువు ప్రారంభమవుతుంది. త్రిమూర్తుల్లో స్థితికారుడు దుష్ట శిక్షకుడు ,శిష్ట రక్షకుడు అయిన మహావిష్ణువుకు ఆయన దేవేరి(భార్య) మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసంగా చెప్పుకుంటారు. వివిధ రకాల పూజలు , వ్రతాలు ఆచరించడం వల్ల విశేష ఫలితాలు ప్రసాదించే దివ్యమైన మాసంగా పెద్దలు చెబుతారు. మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రావణ నక్షత్రం కావడం , అటువంటి పేరుతో ఏర్పడిన శ్రావణమాసం మహావిష్ణువు పూజకు ఎంతో ఉత్కృష్టమైనది. ఈ మాసంలో చేసే దైవ కార్యాలకు ఎంతో శక్తి ఉంటుందని వేద పురాణాలు చెబుతున్నాయి.

**శివారాధనకు ఎంతో విశిష్టత......**

శ్రావణమాసం దక్షిణాయనంలో వచ్చే విశిష్టమైన మాసాల్లో శ్రావణమాసం ఒకటి. ఈ మాసం శివ పూజకు విశిష్టమైనది. ముఖ్యంగా భగవదారాధనలో శివ , కేశవ భేదం లేకుండా పూజించడానికి విశేషమైనది. ఈ నెలలో చేసే ఏ చిన్న దైవకార్యమైనా కొన్ని వేల రెట్లు శుభ ఫలితాన్నిస్తుందని ప్రతీతి. సోమవారాలు పగలంతా ఉపవాసం ఉండి రాత్రి వేళలో స్వామివారికి రుద్రాభిషేకాలు , బిల్వార్చనలు చేస్తే పాపాలు కడతేరుతాయని శాస్త్ర వచనం.



సోమవారాల్లో శివుడి ప్రీత్యార్థం ఈ వ్రతాన్ని (ఉపవాసదీక్షను) చేయాలి. ఈ వ్రతంలో ఉపవాసం ఉండగలిగినవారు పూర్తిగా, అలా సాధ్యంకానీ పక్షంలో రాత్రి పూజ ముగిసిన అనంతరం ఆహారాన్ని భుజించవచ్చు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల అనేక శుభ ఫలితాలు కలుగుతాయి.

వీటికి తోడు శ్రావణ శుక్ల పక్షంలో గల పదిహేను రోజులు ఎంతో విశేషమైన రోజులనీ ఒక్కోరోజు ఒక్కో దేవుడికి పూజలు చేయాలని వేద శాస్త్రలు చెబుతున్నాయి. ఈ మాసంలో భక్తితో ఆచరించే ప్రతి పూజకు తగిన ప్రతిఫలం ఉంటుందంటున్నారు పండితులు.

**మంగళ గౌరీ వ్రతం...**

శ్రావణ మాసంలో అన్ని మంగళవారల్లో చేసే వ్రతమే మంగళగౌరీ వ్రతం. దీన్ని శ్రావణ మంగళవార వ్రతం అనీ , మంగళగౌరీ నోము అని వివిధ రకాలుగా పిలుస్తుంటారు. ఈ వ్రతాన్ని గురించి నారధుడు సావిత్రికి , శ్రీకృష్ణుడు ద్రౌపదికి తెలిపినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ వ్రతాన్ని కొత్తగా పెళ్లి అయిన వారు ఆచరించాలి. వివాహమైన తర్వాత వచ్చే శ్రావణంలో ఈ వ్రతాన్ని చేయడం ప్రారంభించాలి. శ్రావణమాసంలో వచ్చే అన్ని మంగళవారాల్లో ఈ వ్రతం క్రమం తప్పకుండా చేయాలి. ఐదు సంవత్సరాల పాటు మంగళగౌరీ వ్రతాన్ని ఆచరించి ఉద్వాపన చేయాలి. దీంతో వారు నిండు సుమంగళిగా ఉండడమే కాకుండా వారి కుటుంబంలో సుఖశాంతులు,అష్ట ఐశ్వర్యాలు ఉంటాయి.

**.........వరలక్ష్మీ వ్రతం....**

శ్రావణమాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం ఈ వ్రతం చేయాలి. ఒకవేళ అప్పుడు వీలుకాకుంటే శ్రావణ మాసంలో మరొక శుక్రవారమైనా ఈ వ్రతం ఆచరించవచ్చు. పూజ మండపంలో నిండు కలశాన్ని ఏర్పాటు చేసుకుని దానికి వరలక్ష్మీ దేవి ముఖప్రతిమను అలంకరించి పూజ చేయాలి. తర్వాత తొమ్మిది ముడులతో తోరణాన్ని తయారు చేసి పూజ చేసిన అనంతరం ఈ శ్లోకాని పటించాలి.

**శ్రవణ మాసంలోని విశిష్టతలు..**

శుక్ల ద్వాదశి , దామోదర ద్వాదశి అని ఈ మాసంలో రెండు శుభ దినాలున్నాయి. శుక్ల పక్ష ఏకాదశి నాడు ఉపవాసం ఉండి మహావిష్ణువును పూజించినట్లయితే మోక్షం లభిస్తుంది. ఈ నెలలో చేయాల్సిన విధులు , పూజలు , వ్రతాలు , నియమాలు , తూచ తప్పకుండా ఆచరిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయి.

# బలమైన సంఘటన డాక్టర్ గా ఉన్న నన్ను పోలీస్ అధికారిని చేసింది- విశాఖ నగర పోలీసు కమిషనర్

**ఫ్రెండ్లీ పోలీసింగ్ నా సక్సెస్ ఫార్ములా**

**ఐపీఎస్ అంటే నా దృష్టిలో**

**ఇండియన్ పబ్లిక్ సర్వీస్**

**విశాఖ ప్రజలు, ప్రజా ప్రతినిధులు**

**ఎంతో మంచివారు**

**క్రైమ్ రిపోర్టర్స్ తో ముఖాముఖి కార్యక్రమంలో**

**శంఖబ్రత బాగ్చి ఆసక్తికర వ్యాఖ్యలు**






**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి జూలై 25.** విశాఖపట్నం : క్రైమ్ రిపోర్టర్స్ తో ముఖాముఖి లో విశాఖ నగర పోలీసు కమిషనర్ మాట్లాడుతూ నా జీవితంలో ఓ సంఘటన డాక్టర్ గా ఉన్న నన్ను పోలీసు అధికారిగా మార్చేసింది. 1990 దశకంలో పశ్చిమ బెంగాల్లో ఓ పోలీస్ స్టేషన్ వద్ద ఓ సామాన్య కుటుంబం ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితుల్ని కళ్ళారా చూసిన నేను తీవ్రంగా చెల్లించి పోయాను. ఆ పేద కుటుంబం తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకుంటే వినే పోలీసే లేకుండా పోయాడు. ఆ సంఘటన నా మదిలో బలంగా నాటుకుపోయింది. అప్పుడే నేను పోలీసు అధికారిగా మారాలని గట్టి నిర్ణయం తీసుకున్నాను. ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్) ని పబ్లిక్ సర్వీస్ గా మార్చాలని నిర్ణయించుకున్నాను. ఆ బలమైన కోరికే నన్ను పోలీసు అధికారిగా మార్చింది అని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. శుక్రవారం ఉదయం విశాఖపట్నం క్రైమ్ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సిపితో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా ఆయన ఎన్నో ఆసక్తికరమైన విషయాలను మీడియాతో పంచుకున్నారు. రెండున్నర దశాబ్దాల క్రితం పోలీసులంటే ఎంతో క్రూరమైన వ్యక్తులని జనంలో ఒక అభిప్రాయం ఉండేదని, ఆ అభిప్రాయం కాస్త క్రమేపీ మారుతూ వస్తోందన్నారు. పెండ్లి పోలీసింగ్ ద్వారా ఎన్నో సత్ఫలితాలు సాధించవచ్చని తన కెరియర్లో ఎన్నోసార్లు నిరూపితమయ్యాయని ఆయన స్పష్టం చేశారు. అందుకే ఏ జిల్లాలో, ఏ క్యాడర్లో పనిచేసినా పౌర సంబంధాలు మెరుగుపరుచుకునేందుకు తొలి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. దీంట్లో భాగంగానే తన ఫోన్ నంబర్ ను ప్రజలకు తెలియజేస్తూ ఏ సమయంలో ఏ కష్టం వచ్చినా నేరుగా ఫోన్ ద్వారా గాని, వాట్సాప్ మెసేజ్ రూపంలో గానీ తెలియజేయమని కోరుతున్నానని చెప్పారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ గా గడిచిన ఏడాది కాలంలో నా ఈ ప్రయత్నం ఎంతోమందికి చేరువైందని, పోలీసు శాఖ పట్ల విశ్వసనీయతను పెంచిందని సిపి వెల్లడించారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు, ట్రాఫిక్ క్రమబద్దీకరణకు, సైబర్ నేరాల నియంత్రణకు ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో నైట్ లైఫ్ కల్చర్ పెరుగుతోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని పర్యాటకంగా విస్తరిస్తున్న నగరంలో నైట్ పోలీసింగ్ కూడా పటిష్టంగా చేపడుతున్నామని సిపి చెప్పారు. ఫ్యాక్షనిస్టులను సమర్ధవంతంగా ఎదుర్కొన్నాను..విశాఖలో సంతృప్తికరమైన ఫలితాలు సాధిస్తున్నాను..కడప జిల్లా జమ్మలమడుగు ప్రాంతంలో అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్నప్పుడు ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నట్లు సిపి చెప్పారు. రాజకీయపరంగా తీవ్రమైన ఒత్తిడిలను, ఫ్యాక్షనిస్టుల నుంచి ఎన్నో ఇబ్బందులను చవిచూసినట్లు తెలిపారు. జమ్మలమడుగులో ఫ్యాక్షనిస్టుల భరతం పట్టేందుకు చాలా కఠినంగా పనిచేశానని, ఎలాంటి ఒత్తిళ్లకు తావు లేకుండా విధులు నిర్వర్తించానని చెప్పారు. కాగా నగర పోలీస్ కమిషనర్ గా పనిచేస్తున్న తనకు ఎంతో సంతృప్తి కలుగుతుందని, ఇక్కడున్న ప్రజాప్రతినిధులు, ప్రజలు అంతా కూడా మంచి సహకారాన్ని, మద్దతును అందించడం వల్ల సత్ఫలితాలు సాధించగలుగుతున్నట్లు చెప్పారు. విశాఖను దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు నాలుగు టార్గెట్లువిశాఖ నగరాన్ని ప్రశాంతంగా ఉంచేందుకు చేపట్టాల్సిన చర్యలన్నీ తీసుకుంటున్నానని ఆయన అన్నారు. అలాగే పలు నేరాలపై జైలుకు వెళ్లి తిరిగి బెయిల్ పై బయటకు వచ్చిన వారి కదలికలపై ప్రత్యేక కన్ను వేసి వారిలో నేర ప్రవృత్తిని తగ్గించేందుకు లేదా పూర్తిగా మార్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు చెప్పారు. దీంతోపాటు నగరంలో గల బిచ్చగాళ్లను, ట్రాన్స్ జెండర్ల జీవితాల్లో మార్పు తీసుకువచ్చి, వారికి మంచి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అలాగే ఎక్కడా నిరాశ్రయులు లేకుండా ఆశ్రయాలు కల్పించడం ద్వారా మెరుగైన సమాజానికి బాటలు వేయాలని పనిచేస్తున్నట్లు చెప్పారు. కమిషనర్ గా నేను ఉన్నంతకాలం లో ఈ పనులు పూర్తి చేసేందుకు ప్రతిక్షణం పనిచేస్తానన్నారు. విశాఖపట్నం క్రైమ్ రిపోర్టర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దాడి రవికుమార్, సతీష్ బాబుల సారధ్యంలో జరిగిన ఈ ముఖాముఖి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శేషగిరి, నల్లా రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీ భానోజీ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎస్.ఆర్.ప్రసాద్,సంయుక్త కార్యదర్శులు నరేష్,శివరామకృష్ణ, కోశాధికారి పొట్నూరు వాసు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు మరియు పలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ప్రతినిధులు హాజరయ్యారు.

## కూటమి ప్రభుత్వంలో నాయీ బ్రాహ్మణులకు చేయూత

**రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ**



**విజయవాడ, జూలై 25 (లక్ష్యం ప్రతినిధి):** రాష్ట్రంలోని నాయీ బ్రాహ్మణులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖామంత్రి సవితమ్మ స్పష్టం చేశారు. శుక్రవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ కలిసి నాయి బ్రాహ్మణ సామాజిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన బార్బర్ షాపులవారికి 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్తు కల్పిస్తామని ప్రకటించి అందుకుగాను 150 కోట్లు కేటాయించడం జరిగింది. కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా నాయిబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన బార్బర్ షాపులకు 200 యూనిట్స్ ఉచిత విద్యుత్తుకు సంబంధించిన జీవోని వెంటనే విడుదల చేసి అమలు చేయాలని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నాయిబ్రాహ్మణ సామాజిక వర్గ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన జి.ఓ.లు మరియు సంక్షేమ పథకాలు వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత నిలిపివేయటం జరిగింది. గత వైసిపి ప్రభుత్వంలో నిలిపివేసిన నాయిబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన 13, 14, 26 జీవోలను తిరిగి అమలు చేయాలని తెలిపారు. అమరావతి రాజధానిలో నాయీబ్రాహ్మణులకు 5 ఎకరాలు స్థలం కేటాయించి నాయీబ్రాహ్మణ సంగీత పాఠశాలను (డోలు, నాధస్వరం) ఏర్పాటు చేసి మరియు నాయీబ్రాహ్మణ కుల వృత్తులకు సంబంధించిన తర్ఫీదును నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అందించాలని తెలిపారు. నాయీబ్రాహ్మణ సామజిక వర్గానికి సంబందించిన మహిళలకు బ్యూటీ పార్లర్, ఫ్యాషన్ డిజైనింగ్ మరియు టైలరింగ్ కోర్సులను ప్రారంభించి వారికీ బిసి వెల్ఫేర్ ద్వారా సర్టిఫికెట్లు ఇచ్చి రుణ సదుపాయం కల్పించాలని తెలిపారు.

## ఆంధ్ర రాష్ట్రంలో రక్షణ, అంతరిక్ష వ్యవస్థ అభివృద్ధికి, మౌలిక సదుపాయాలు కల్పనకు సహకరించండి

**-కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్ ను కలసి సీఎం చంద్రబాబు నాయుడి**

**వ్యూహాత్మక ప్రతిపాదనలను అందించిన టిడిపి ఎంపీలు**



ఆంధ్ర రాష్ట్రంలో రక్షణ, అంతరిక్ష వ్యవస్థ అభివృద్ధికి, మౌలిక సదుపాయాలు కల్పనకు సహకరించాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ ను టీడీపీ ఎంపిలు లావు శ్రీ కృష్ణ దేవరాయలు, ఎంపి మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఎంపి దగ్గుమల్ల ప్రసాదరావు కలిశారు. రాష్ట్రాన్ని వ్యూహాత్మక రక్షణ ఉత్పత్తి కేంద్రంగా మార్చే లక్ష్యంతో చేపట్టిన అనేక మైలురాయి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని, అవసరమైన పెట్టుబడులు, అనుమతులు సమాకూర్చి, ప్రాజెక్టు లను వేగవంతం చేయాలన్న సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిపాదనలను కేంద్ర మంత్రికి అందజేశారు. జగ్గయ్యపేట–దొనకొండ క్లస్టర్లో 6వేల ఎకరాల్లో.. క్షిపణులు–మందుగుండు పరిరక్షణ కేంద్రంగా తీర్చిదిద్దాలని, లేపాక్షి, మడకశిరలో 10 వేల ఎకరాలున్న ప్రాంతంలో మిలిటరీ, సివిల్ ఎయిర్క్రాఫ్ట్స్, ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ ఏరోస్పేస్ ఎకోసిస్టంను తయారు చేయాలని,,, విశాఖ పట్నం, అనకాపల్లి క్లస్టర్లో నేవల్ ఎక్విప్మెంట్ ప్రొడక్షన్, ఆయుధ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కర్నూలు, ఓర్వకల్లు క్లస్టర్లో 4 వేల ఎకరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, మిలిటరీ డ్రోన్స్, రోబోటిక్స్, అడ్వాన్స్డ్ డిఫెన్స్ కాంపోనెంట్స్ను ఉత్పత్తి చేయాలని,, తిరుపతి ఐఐటీలో డీఆర్డీవో సెంటర్ ఎక్సెలె న్స్ ను, రక్షణ మంత్రిత్వ శాఖ ద్వారా మందుగుండు సామగ్రి నిల్వ పాలసీని సులభతరం చేయాలని విజ్ఞప్తి చేసారు.

**రక్షణ రంగంలో పెట్టుబడులు మరియు వ్యూహాత్మక ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వండి:**

రక్షణ ఉత్పత్తి, వ్యూహాత్మక ప్రాజెక్టులు, పెట్టుబడులకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఎదగగల సామర్థ్యాన్ని తెలియజేస్తూ కీలక కార్యక్రమాలను వేగవంతం చేయడంలో మద్దతు అందించాలని కోరారు. పాలసముద్రంలో రూ. 2,400 కోట్ల భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ వ్యూహాత్మక సముదాయం, నెల్లూరులో యుఏడిఎన్ఎల్ యొక్క 60,000 టీపీఏ అల్యూమినియం మిశ్రమం ప్లాంట్ పునరుద్ధరణకు సహకరించాలన్నారు. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ యొక్క ఎల్ సిఏ ఎల్ సి హెచ్ విస్తరణ కోసం భూమి, మౌలిక సదుపాయాలు, తూర్పు నౌకాదళ కమాండ్ మరియు నౌకాదళ ఆపరేషనల్ బేస్ లకు మద్దతుగా విశాఖపట్నంలో నౌకాదళ స్పెషల్ ఎకనామిక్ జోన్ మరియు శిక్షణా సౌకర్యం..అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్క్రాఫ్ట్ (ఏఎమ్ సిఏ) ప్రోగ్రామ్ కింద ఎమ్ ఆర్ ఓ %౧% అసెంబ్లీ కోసం లేపాక్షి–మడకశిర ప్రతిపాదన... క్షిపణి మరియు యుఏవి పరీక్షా శ్రేణుల సమీపంలో దొనకొండలోని వైమానిక దళ స్టేషన్ వంటి వాటి గురించి అభ్యర్థించారు. రాష్ట్రంలో సమగ్ర రక్షణ సృష్టించేందుకు నీతి ఆయోగ్, పరిశ్రమ నిపుణులు డి ఆర్ డి ఓ మాజీ ఛైర్మన్ సతీష్ రెడ్డితో సమన్వయం చేసుకోవాలని కూడా ఈ ప్రతిపాదన కోరుతోందని...ఈ కార్యక్రమాలు "ఆత్మనిర్భర్ భారత్" లక్ష్యాలకు అనుగుణంగా, భారతదేశ వ్యూహాత్మక సామర్థ్యాలను బలోపేతం చేయడంతో పాటు రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధిని, ఉపాధిని పెంపొందించడం లక్ష్యంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ను భారతదేశ రక్షణ, ఏరోస్పేస్ తయారీ పర్యావరణ వ్యవస్థలో కీలక స్తంభంగా నిలవడానికి, జాతీయ భద్రత, స్వదేశీకరణ, స్వావలంబన ప్రయత్నాలకు గణనీయంగా దోహదపడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రత్యేక ప్రయత్నం ఆంధ్రప్రదేశ్ను జాతీయ రక్షణ ఏరోస్పేస్ శక్తి కేంద్రంగా నిలబెట్టడానికి, కేంద్రం నుండి అతిపెద్ద రక్షణ పెట్టుబడులను ఆకర్షించడానికి నూతన సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO